News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :273 | ఖమ్మం | గురువారం నవంబర్ 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad




# తెలంగాణలో కాంగ్రెస్ అనుకూల పవనాలు

- జూబ్లీహిల్స్‌లో విజయం ఖాయం
- ఓటు చోరీ వల్లే రాష్ట్రంలో భాజపాకు 8 ఎంపీ సీట్లు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్

ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయని, వచ్చే శాసనసభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌దే విజయమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. రెండో సారి అధికారం చేపట్టి సోనియాగాంధీకి కానుకగా ఇస్తామని పేర్కొన్నారు. ఆయన బుధవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయం. సీఎం సహా అప్పగించిన బాధ్యతలు చక్కగా నిర్వర్తించిన మంత్రులకు, నాయకులకు ధన్యవాదాలు. ఓడిపోతున్నామనే బాధతో భారత రాష్ట్ర సమితి నేతలు రిగ్గింగ్ ఆరోపణలు చేయడం సరికాదు. స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఆదేశాలు పాటిస్తాం. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు, ముఖ్య నాయకులం రెండు, మూడు రోజుల్లో సమావేశమై దీనిపై చర్చిస్తాం. ఏఐసీసీ పెద్దలతో మాట్లాడి ఎన్నికలపై ముందుకు వెళ్తాం. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలన్నది మా తపన. కానీ, కేంద్రంలోని భాజపా అడ్డుతగులుతుంది. త్వరలో ఓట్ చోరీపై కమిటీ వేస్తాం. తెలంగాణలో కూడా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటుచోరీ జరగడం వల్లే భాజపాకు 8 సీట్లు వచ్చాయి. నెలాఖరులోగా డీసీసీ నూతన అధ్యక్షులను ప్రకటిస్తాం. సీనియర్ నేత జెట్టి కుసుమకుమార్‌ను ఏఐసీసీ కార్యదర్శిగా నియమించడం సంతోషకరం' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

# ఉమర్ నబీ ఉగ్రావేశం

- దాడుల గురించి అతడు తరచూ అతిగా మాట్లాడేవాడు
- ముజమ్మిల్, ఆదిల్‌తో కలిసి పేలుడు పదార్థాల సేకరణ
- విచారణలో షాహీన్ వెల్లడి?



ఎర్రకోటవద్ద కారు బాంబు పేలుడుకు పాల్పడ్డాడని అనుమానిస్తున్న ఉమర్ నబీ.. దేశంలోని పలు ప్రాంతాల్లో ఉగ్ర దాడులు చేయడం గురించి ప్రతిసారీ ఉద్వేగభరితంగా మాట్లాడేవాడని తెలుస్తోంది. డాక్టర్ ముజమ్మిల్, ఆదిల్‌తో కలిసి దాదాపు రెండేళ్ల నుంచి అమ్మోనియం నైట్రేట్ వంటి పేలుడు పదార్థాలను అతడు సేకరిస్తున్నట్లు సమాచారం. వీటిని ఉపయోగించి పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ కోసం దేశవ్యాప్తంగా దాడులు చేసేందుకు సన్నాహాలు చేసినట్లు బయటపడింది. ఫరీదాబాద్ ఉగ్ర కుట్రలో భాగస్వామి అయిన డాక్టర్ షాహిన్‌ను విచారించినప్పుడు ఈ వివరాలు వెల్లడైనట్లు సమాచారం. ఫరీదాబాద్ మాడ్యూల్‌తో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో డాక్టర్ షాహీన్‌ను అరెస్టు చేసిన అధికారులు.. తదుపరి విచారణ కోసం ఆమెను శ్రీనగర్ తీసుకెళ్లారు. విచారణ సమయంలో ఆమె నుంచి అధికారులు కీలక విషయాలు రాబట్టారు. ఫరీదాబాద్ మాడ్యూల్‌లో తన సోదరుడు పర్వేజ్ సయీద్ భాగమని ఆమె పేర్కొన్నట్లు తెలిసింది.

వివరాలు 2లో..

# 5 విమానాలకు బాంబు బెదిరింపులు.. సెక్యూరిటీ అలర్ట్

తనిఖీలు చేపట్టిన భద్రతా సిబ్బంది




న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో బాంబ్ బ్లాస్ట్ ఘటన జరిగిన నేపథ్యంలో తాజాగా ఎయిరిండియా, ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపింది. బుధవారం వారణాసికి వెళ్తున్న ఎయిరిండియా విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపులు వచ్చాయని ఎయిరిండియా సంస్థ వెల్లడించింది. వెంటనే తాము బాంబ్ థ్రెట్? అసెస్ మెంట్ కమిటీని అలర్ట్ చేశామని తెలిపింది. వారణాసిలో విమానం ల్యాండ్ అవగానే ప్యాసింజర్లను దింపామని, విమానాన్ని భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారని పేర్కొంది. తనిఖీలు పూర్తయి, అనుమతి వచ్చిన తర్వాత తిరిగి ఆ విమానాన్ని నడుపుతామని చెప్పింది. మరోవైపు ఇండిగో కంపెనీ విమానాల్లోనూ బాంబులు ఉన్నాయంటూ బుధవారం ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, తిరువనంతపురం ఎయిర్ పోర్టులకు బెదిరింపులు వచ్చాయి.

వివరాలు 2లో..

# ఇకపై ఇలాంటి పొరపాటు చేయను



- ఆ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు... ఈ విషయంలో చేసిన తప్పుకు క్షమించండి: ప్రకాశ్ రాజ్
- బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్
- 2016లో తాను ప్రమోట్ చేశానని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నానని వెల్లడి
- తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పుతప్పే అన్న ప్రకాశ్ రాజ్

వివరాలు 2లో..

# కాళేశ్వరంలో కేసీఆర్ అక్రమాలను కమిషన్ నిర్ధారించింది

- బ్యారేజీల్లో అవకతవకలకు మాజీ సీఎం నిర్ణయాలే కారణమని చెప్పింది
- విచారణకు భారత రాష్ట్ర సమితి అధినేత స్వచ్ఛందంగా హాజరయ్యారు
- కేసీఆర్ పిటిషన్‌ను కొట్టివేయండి
- హైకోర్టులో ప్రభుత్వం కౌంటర్



కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో విధాన, పరిపాలన, ఆర్థికపరమైన అవకతవకలపై జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసి విచారణ జరిపించినట్లు హైకోర్టుకు ప్రభుత్వం బుధవారం నివేదించింది. మాజీ సీఎం కేసీఆర్ అక్రమాలను కమిషన్ నిర్ధారించిందని పేర్కొంది. ఆయన తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలతో ప్రభుత్వ ఖజానాకు రూ.7,500 కోట్ల నష్టం వాటిల్లినట్లు వెల్లడించిందని తెలిపింది. సమష్టి నిర్ణయమంటూ కేసీఆర్ తప్పించుకోజాలరని, మంత్రివర్గం ఆమోదం పొందనందున అది సమష్టి నిర్ణయం కాబోదని పేర్కొంది. రాజ్యాంగం ప్రకారమే కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. సాక్షుల క్రాస్ ఎగ్జామినేషన్‌కు అవకాశం కల్పించాలని కేసీఆర్ అడగలేదని, అందువల్ల ఇప్పుడు అభ్యంతరం తెలపడం చెల్లదంది. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదికను సవాలు చేస్తూ కేసీఆర్ వేసిన పిటిషన్‌లో హైకోర్టు ఆదేశాలతో ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసింది. నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా వేసిన కౌంటరులోని అంశాలు...

### స్వచ్ఛందంగా హాజరయ్యారు...


కమిషన్ ముందు విచారణకు కేసీఆర్ అభ్యంతరం తెలపకుండా స్వచ్ఛందంగా హాజరయ్యారు. కమిషన్ సమర్పించింది నిజనిర్ధారణ నివేదిక మాత్రమేనని... దాని ఆధారంగా చర్యలు తీసుకోవడానికి వీల్లేదని రామకృష్ణ దాల్మియా వర్సెస్

వివరాలు 2లో..

ఢిల్లీ పేలుడు ఘటన.. ప్రధాని మోదీ నేతృత్వంలో

# కేబినెట్ ఉన్నతస్థాయి సమావేశం

- ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా మౌనం పాటించిన కేంద్ర కేబినెట్
- పేలుడు ఘటనను ఖండించిన కేంద్ర కేబినెట్
- కిరాతక ఉగ్ర ఘాతుకంగా అభివర్ణించిన కేంద్ర కేబినెట్




ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్ర కేబినెట్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించింది. ఈ ఉగ్ర ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించిన కేంద్ర కేబినెట్, పేలుడు ఘటనను ఖండించింది.

వివరాలు 2లో..

# ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- భూటాన్ పర్యటన ముగించుకుని తిరిగొచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీలోని లోక్ నాయక్ జైప్రకాశ్ ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడిన వైనం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



భూటాన్ పర్యటన ముగించుకుని నేడు దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు

వివరాలు 2లో..

# రూ.163 కోట్లు విడుదల చేయండి

## గురుకులాలు, మధ్యాహ్న భోజనం బకాయిలపై భట్టి విక్రమార్క ఆదేశం



గురుకులాలు, మధ్యాహ్న భోజనం పథకం బకాయిలు రూ.163 కోట్లు వెంటనే విడుదల చేయాలని ఆర్థికశాఖ అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. బుధవారం ఆయన ప్రజాభవన్‌లో ఆర్థికశాఖ, గురుకులాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వీటిలో ఎస్సీ గురుకులాలు, హాస్టళ్లకు సంబంధించిన డైట్, అద్దె, కాస్మెటిక్స్ బకాయిలు రూ.51.36 కోట్లు..

వివరాలు 2లో..

# జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు



- ప్రజా సమస్యలు గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే జాగృతి లక్ష్యమన్న కవిత
- నల్గొండ జిల్లాలో కీలక నేతలు ఉన్నా అభివృద్ధిలో వెనుకబడిందన్న కవిత
- జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదన్న కవిత

వివరాలు 2లో..

# ఉమర్ నబీ ఉగ్రావేశం

- మొదటి పేజీ తరువాయి

దీంతో జమ్మూ కశ్మీర్ పోలీసులు మంగళవారం అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే అతడివద్ద ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదని అధికారులు వెల్లడించారు. అరెస్టు అవుతాననే అనుమానంతో వాటిని అతడు దాచి ఉంచొచ్చని భావిస్తున్నారు. ఈ క్రమంలో గురుగ్రామ్‌కు చెందిన అమ్మోనియం నైట్రేట్ సరఫరాదారుడిని అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. త్వరలోనే అతడిని అరెస్టు చేస్తామని అధికార వర్గాలు తెలిపాయి. జమాత్ ఉల్ మొమినాత్‌కు జైషే చీఫ్ మసూద్ అజార్ సోదరి సాదియా అజార్ నేతృత్వం వహిస్తోంది. ఈ విభాగంలో షాహీన్ కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో మహిళా విభాగాలు స్థాపించి, నియామకాలు చేపట్టడం వంటి కార్యకలాపాలు చూస్తున్నట్లు సమాచారం.

**నమ్మలేకపోతున్నాం: షాహీన్ సోదరుడు**

ఉగ్రవాదులతో తన సోదరికి సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని నమ్మలేకపోతున్నామని షాహిన్ సోదరుడు మహమ్మద్ షోయబ్ పేర్కొన్నారు. అసలు ఆమె పెళ్లిళ్లలో తప్ప ఎప్పుడూ బురా? ధరించలేదని షాహీన్ మాజీ భర్త డాక్టర్ జాఫర్ హయత్ వెల్లడించారు.

'పోలీసులు, ఉగ్రవాద వ్యతిరేక భద్రతా దళం సిబ్బంది మా ఇంటికి వచ్చారు. సోదాలు చేశారు. వివరాలను అడిగారు. సాధారణ ప్రశ్నలు అడిగారు.

నన్నుగానీ, నా తండ్రినిగానీ ఇబ్బంది పెట్టలేదు. గత నాలుగేళ్లుగా షాహీన్ మాతో టచ్‌లో లేదు. అప్పుడప్పుడూ షాహీన్ పిల్లలతో మా తల్లిదండ్రులు మాట్లాడేవారు. లఖ్‌నవూలోని ఐఐఎం రోడ్డులో ఉన్న షాహీన్ ఇంటికి మేం ఎప్పుడూ వెళ్లలేదు. ఆ రోడ్డులో ఆమెకు ఇల్లుందని తెలుసు. కానీ అది ఎక్కడ ఉందో తెలియదు. మెడిసిన్ చదివేటప్పుడూ ఆమె ఎటువంటి అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడినట్లు అనిపించలేదు. ఇప్పటికీ ఉగ్ర లింకులను నమ్మలేకపోతున్నాం' అని షోయబ్ వివరించారు.

'ఆమె ఉగ్రవాదులతో కలిసి పని చేస్తుందని విని షాకయ్యా. ఒక నెల కిందటే షాహీన్‌తో మాట్లాడా. ప్రయాగ్‌రాజ్‌లో ఆమె మెడిసిన్ పూర్తి చేసింది' అని ఆమె తండ్రి తెలిపారు.

'మంగళవారం సాయంత్రమే షాహీన్ అరెస్టయిన విషయం తెలిసింది. మేం 2003 నవంబరులో పెళ్లి చేసుకున్నాం. విడివిడిగా మెడిసిన్ చదువుకున్నాం. మాకు ఇద్దరు పిల్లలున్నారు. 2012లో మేం విడాకులు తీసుకున్నాం. అయితే మేమెప్పుడూ గొడవపడలేదు. విడాకులైనప్పటి నుంచి నేను ఆమెతో మాట్లాడలేదు. ఆమెను ఎప్పుడూ నేను బురా?లో చూడలేదు' అని కాన్పూర్‌లో ఉంటున్న ఆప్తమాలజిస్టు అయిన హయత్ తెలిపారు. ఆస్ట్రేలియాలో గానీ, ఐరోపాలోగానీ స్థిరపడాలని అప్పట్లో అనేదని వెల్లడించారు. ఆమె భారత్‌లోనే ఉన్నట్లు ఇటీవలే తెలిసిందని వివరించారు.

**మరో ఇద్దరితో కలిసి..**

అల్-ఫలా విశ్వవిద్యాలయంతో సంబంధాలున్న షాహిన్‌కు ముజమ్మిల్ గనయీతోపాటు మరో వైద్యుడితో సంబంధాలున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ ముగ్గురు జైషే మహమ్మద్, అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్‌తో కలిసి పని చేస్తున్నట్లు తేలింది. ఈ మాడ్యూల్.. కశ్మీర్, ఉత్తర్ ప్రదేశ్, హరియాణాల్లో విస్తరించినట్లు అనుమానిస్తున్నారు.

# ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- మొదటి పేజీ తరువాయి

బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. “ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం” అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు. దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏమరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకి అప్పగించిన విషయం తెలిసిందే.

కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతస్థాయి భద్రతాధికారులతో సమావేశమై దర్యాప్తు పురోగతిని సమీక్షించారు.

కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. “దోషులను పట్టుకోవడంలో ఏ ఒక్క అంశాన్నీ విడిచిపెట్టం” అని

ఆయన స్పష్టం చేశారు. ఎన్ఐఏ, ఐబీ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు. ఇది గరిష్ఠ నష్టం కలిగించే లక్ష్యంతో జరిపిన ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వెయ్యికి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతంలోని మొబైల్ ఫోన్ డంప్ డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

# కాళేశ్వరంలో కేసీఆర్ అక్రమాలను కమిషన్ నిర్ధారించింది

- మొదటి పేజీ తరువాయి

జస్టిస్ ఎస్.ఆర్.తెందుల్కర్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేసీఆర్ ప్రస్తావించారు. ప్రస్తుత కేసులో అందరినీ విచారించిన తర్వాత నిబంధనల ప్రకారం కేసీఆర్‌ను కమిషన్ విచారణకు పిలిపించింది. ఆయన విజ్ఞప్తి మేరకు ఇన్-కెమెరా ప్రొసీడింగ్స్ చేపట్టింది. అయినా తనకు వాదన వినిపించే అవకాశం ఇవ్వలేదనడం సరికాదు. ప్రజాప్రయోజనాల కోసమే ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్ కుంగిపోవడం, ప్లానింగ్, డిజైనింగ్, నిర్మాణ, నిర్వహణలో లోపాలున్నాయని, పునర్నిర్మించకపోతే నిరుపయోగంగా మారుతుందని జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ ప్రాథమిక నివేదికలో పేర్కొంది. కొంత మంది ప్రయోజనాల నిమిత్తం ప్రజాధనం దుర్వినియోగం చేశారు. స్థలం ఎంపిక నుంచి డిజైన్ ఖరారు, కాంట్రాక్టుల అప్పగింత, అమలు, నిర్వహణ అంతా కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే జరిగింది. ప్రభుత్వ రికార్డుల ఆధారంగా జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణ చేపట్టింది. బ్యారేజీ నిర్మాణంలో పాత్ర ఉన్న సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా నివేదిక సమర్పించింది. బ్యారేజీల ప్లానింగ్, డిజైన్, నిర్మాణం, కాంట్రాక్టు అప్పగింత, అమలు, నాణ్యత, ఆర్థిక నిర్వహణల్లో అక్రమాలు జరిగినట్లు కమిషన్ నిర్ధారించింది.

**అన్నింటికీ కారణం కేసీఆరే!**

బ్యారేజీల నిర్మాణంలో అవకతవకలకు కేసీఆర్ సహా కొంతమంది రాజకీయ నాయకులు, ఐఏఎస్‌లు, ఇంజినీరింగ్ అధికారులు బాధ్యులని కమిషన్ తేల్చిచెప్పింది. స్థలం, డిజైన్ ఎంపిక వంటి కీలక దశలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నందువల్ల... ఆయన పాత్రపై విచారణ తప్పనిసరి. సీడబ్ల్యూసీకి డీపీఆర్‌ను సమర్పించడానికి 11 నెలల ముందే పరిపాలనాపరమైన అనుమతులు మంజూరయ్యాయి. నిర్మాణంలో కాంట్రాక్టర్ల ఎంపిక, అంచనా సవరణలు, షరతుల్లో సడలింపులు దురుద్దేశపూరితమైనవే. అంచనా విలువ రూ.1,942.48 కోట్లు పెంచడం వల్ల కాంట్రాక్టర్లకు రూ.612.51 కోట్ల అనుచిత లబ్ధి కలిగింది. దీన్ని వసూలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది.

**విధివిధానాల ప్రకారమే విచారణ**

కమిషన్ విధివిధానాలను పిటిషనర్ సవాలు చేయలేదు. కమిషన్ నివేదిక... పిటిషనర్ సహా అందరికీ అందుబాటులో ఉంది. దాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టకముందు బయటకు వెల్లడించలేదు. మంత్రివర్గం అవగాహన నిమిత్తం నిర్వహించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లోని అంశాలు పత్రికల్లో రాగా... వాటి ఆధారంగా ఆరోపణలు చేస్తున్నారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నిష్పాక్షికంగా, సుదీర్ఘంగా విచారణ జరిపి ఆధారాలతో నివేదిక సమర్పిస్తే రాజకీయంగా తన ప్రతిష్ఠను దెబ్బతీయడానికేనని కేసీఆర్ చెప్పడం సరికాదు. కమిషన్ విచారణ సందర్భంగా సెక్షన్ 8(బీ), 8(సీ)ల గురించి అడగకుండా.... ఇప్పుడు ప్రశ్నిస్తూ పిటిషన్ వేయడం చెల్లదు. అందువల్ల ఆ పిటిషన్‌ను కొట్టివేసి, మధ్యంతర ఉత్తర్వులను ఎత్తివేయాలి.

# మేడిగడ్డ పునరుద్ధరణకు చర్యలు చేపట్టాం

కాళేశ్వరం ప్రాజెక్టులో దెబ్బతిన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను శాస్త్రీయ విధానంలో పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సాంకేతిక సంస్థల నుంచి ప్రతిపాదనలు ఆహ్వానించగా... కొన్ని సంస్థలు ముందుకొచ్చాయని పేర్కొన్నారు. పునరుద్ధరణ పనుల కోసం చేపట్టే సాంకేతిక పరీక్షలకు అయ్యే ఖర్చును బ్యారేజీలను నిర్మించిన కాంట్రాక్టర్లే భరించాలని స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మేడిగడ్డతోపాటు ప్రాణహిత-చేవెళ్ల, సమ్మక్క-సారక్క ప్రాజెక్టు, సీతమ్మసాగర్, సీతారామసాగర్, మోడికుంట వాగు, చనాఖా-కోర్టా, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులు, కృష్ణా నదీజలాల వివాదాల ట్రైబ్యునల్, దేవాదుల ప్యాకేజీ-6 సవరణ అంచనాలు, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ హెలిబోర్న్ సర్వే తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. ప్రాజెక్టులకు సీడబ్ల్యూసీ అనుమతులు వేగంగా సాధించడంపై దృష్టి పెట్టాలని, ప్రాణహిత-చేవెళ్లకు ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌వోసీ తీసుకోవాలని అధికారులకు సూచించారు. “గత భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం

కాళేశ్వరం ప్రాజెక్టుపై భారీగా ప్రజాధనం వెచ్చించింది. బ్యారేజీలను తిరిగి వినియోగంలోకి తీసుకురావడమే ప్రభుత్వంపై ఉన్న ముఖ్యమైన బాధ్యత. మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలడానికి, అన్నారం, సుందిళ్లల్లో లీకేజీలకు అడ్డగోలు నిర్ణయాలు, వ్యవస్థాపరమైన వైఫల్యాలు కారణమని విజిలెన్స్ కమిషన్, నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ, జ్యుడీషియల్ కమిషన్ నివేదికలు స్పష్టం చేశాయి. నీటిపారుదలశాఖకు చెందిన సీడీవోను విచారణ సంస్థలు తప్పుబట్టాయి. రాజకీయ, ఇంజినీరింగ్ స్థాయుల్లో వైఫల్యాలున్నాయి. ఈ నేపథ్యంలో స్వతంత్ర, అత్యున్నత సాంకేతిక సంస్థలను కన్సల్టెంట్లుగా నియమించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**వరదనీరు తగ్గిన తర్వాతే పరీక్షలు..**

గోదావరిలో వరదనీరు తగ్గిన 15-20 రోజుల తర్వాత పుణెలోని కేంద్ర జల, విద్యుత్తు పరిశోధన సంస్థ (సీడబ్ల్యూపీఆర్ఎస్) ద్వారా భూభౌతిక, హైడ్రాలిక్ పరీక్షలు నిర్వహిస్తాం. ప్రతిపాదనలిచ్చిన సంస్థల్లో ఐదింటిని షార్ట్‌లిస్ట్ చేస్తాం. వాటిలో మూడింటిని తుది దశకు ఎంపిక చేస్తాం. ఎంపికైన సంస్థ... సీడీబ్ల్యూపీఆర్ఎస్ డేటాను ఉపయోగించుకుని డిజైన్లు, అంచనాలు రూపొందించాల్సి ఉంటుంది. డిజైన్లను సీడబ్ల్యూసీ ఆమోదించిన తర్వాతే పనులు ప్రారంభిస్తాం” అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇకపై ఇలాంటి పొరపాటు చేయను

బెట్టింగ్ యాప్స్‌లు, గేమింగ్ యాప్స్‌లలో పెట్టుబడులు పెట్టి ఎంతోమంది యువత ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనివల్ల వారి కుటుంబాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నటుడు ప్రకాశ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2016లో తాను ఒక యాప్‌న ప్రమోట్ చేశానని, అయితే ఆ యాప్ 2017లో బెట్టింగ్ యాప్‌గా రూపాంతరం చెందిందని ఆయన తెలిపారు. వెంటనే తాను ఆ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని ప్రకాశ్ రాజ్ అన్నారు. ఈ విషయంలో తాను క్షమాపణ కోరుతున్నానని ఆయన తెలిపారు. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ల కారణంగా ఎంతోమంది నష్టపోయి, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందని, కష్టపడితేనే డబ్బులు వస్తాయని కాబట్టి అందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు తనను క్షమించాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటానని ఆయన అన్నారు.

### జాగృతి సంస్థతో పెట్టుకున్న వాళ్లు

## ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు

తెలంగాణ జాగృతి సంస్థతో పెట్టుకున్నవారు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రజా సమస్యలను గుర్తించి ప్రభుత్వంతో పరిష్కారం చేయించడమే తెలంగాణ జాగృతి లక్ష్యమని అన్నారు. ఆసుపత్రుల్లో సిబ్బంది సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, పూర్తిస్థాయిలో వసతులు లేకపోవడం బాధాకరమని ఆమె పేర్కొన్నారు. జిల్లాలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. జిల్లాలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లాంటి పెద్ద నాయకులు ఉన్నప్పటికీ, జిల్లా అభివృద్ధిలో వెనుకంజలో ఉందని విమర్శించారు. జిల్లా కేంద్రంలో ఉన్న తన ఫ్లెక్సీని చించివేయడం సరికాదని ఆమె అన్నారు. జిల్లాలో ప్రతిపక్షం లేకపోవడంతో అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీ నాయకులు జాగృతిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని ఆమె అన్నారు.

## 5 విమానాలకు బాంబు బెదిరింపులు.. సెక్యూరిటీ అలర్ట్

- మొదటి పేజీ తరువాయి

దీంతో ఆయా విమానాల్లో సెక్యూరిటీ చెకింగ్స్ చేపట్టినట్టు ఆ సంస్థ వెల్లడించింది. అయితే, ఇప్పటివరకూ విమానాలకు బాంబు బెదిరింపులు ఈ - మెయిల్స్ ద్వారా వచ్చేవని.. ఇప్పుడు అలా కాకుండా డిజిటల్ మెసేజ్ ల రూపంలో వచ్చాయని ఎయిరిండియా వర్గాలు తెలిపాయి.

### ఢిల్లీ పేలుడు ఘటన.. ప్రధాని మోదీ నేతృత్వంలో

## కేబినెట్ ఉన్నతస్థాయి సమావేశం

- మొదటి పేజీ తరువాయి

ఇది కిరాతక ఉగ్ర ఘాతుకంగా పేర్కొంది. ఉగ్రవాదంపై పోరు కొనసాగించాలని నిర్ణయించింది. ఈ ఘటనకు కారకులైన వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేసింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. సమీక్ష సమావేశంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, ఎగుమతి ప్రోత్సాహక మిషన్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ఆమోద ముద్ర వేసింది. దీని ద్వారా ఆరేళ్లపాటు రూ. 25,060 కోట్లు కేటాయించనున్నారు. ఎగుమతుల ఎకో సిస్టమ్ బలోపేతానికి ఈ మిషన్‌ను తీసుకువచ్చారు. ఎగుమతిదారుల కోసం క్రెడిట్ గ్యారంటీ పథకం విస్తరణకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.

## రూ.163 కోట్లు విడుదల చేయండి

- మొదటి పేజీ తరువాయి

మైనార్టీ విద్యాసంస్థలకు రూ.47.61 కోట్లు, మధ్యాహ్న భోజనానికి రూ.63.92 కోట్లు ఉన్నట్లు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలనే సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యార్థుల డైట్ ఛార్జీలు 40%, కాస్మెటిక్ ఛార్జీలు 200% పెంచినట్లు గుర్తు చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను సమీక్షించేందుకు అధికారులు తనిఖీలు చేయాలని సూచించారు.

**'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం' సాయంతో..**

సివిల్స్ పరీక్షలు రాసేవారిని ప్రోత్సహించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం' పథకం ద్వారా సాయం పొంది, 43 మంది ఇంటర్వ్యూలకు ఎంపికవడం అభినందనీయమని భట్టి విక్రమార్క తెలిపారు. గత ఏడాది ఈ పథకాన్ని ప్రారంభించగా ఇప్పటివరకు 342 మందికి సింగరేణి సంస్థ రూ.3.62 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికింద ఈ సంవత్సరం మెయిన్స్ రాతపరీక్షలకు ఎంపికైన 202 మంది అభ్యర్థులకు ప్రతి ఒక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించగా వారిలో 43 మంది ఇంటర్వ్యూలకు అర్హత పొందారన్నారు. వీరికి మరో రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయంతో పాటు ఇంటర్వ్యూకు వెళ్లినప్పుడు దిల్లీలో వసతి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇంటర్వ్యూలలోనూ సత్తా చాటి తెలంగాణ ప్రతిష్ఠను దేశవ్యాప్తం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని భట్టి తెలిపారు. రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయ హస్తం కింద ఇప్పటి వరకు శిక్షణ పొందిన వారిలో ఏడుగురు సివిల్ సర్వీసెస్ సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీ, జన్మదిన వేడుకలు,

● మండల కమిటీ ఆధ్వర్యంలో



**నవంబర్ 12 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడునీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, వారినీ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల్ జనరల్ సెక్రెటరీ
కొండి శ్రీనివాస్, ఎండి ముజామిల్, బిసి మండల అధ్యక్షులు అన్నం ఆంజనేయులు ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, కిసాన్ సేల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, ఫిషర్ మెన్ అధ్యక్షులు సోమ వెంకట్, యువ నాయకులు చిక్కుడు మహేష్ పాల్గొన్నారు,

# సీనియర్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి, పీఆర్సీ వెంటనే ప్రకటించాలి: టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ డి కిరణ్ కుమార్.




**సి.కే న్యూస్ నవంబర్ 12 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటిఎఫ్) ధర్మసాగర్ మండలం సభ్యత్వ నమోదు కార్యక్రమం లో భాగంగా మండలంలోని ఉనికిచర్ల, దేవునూరు, నారాయణగిరి, సాయిపేట, ముప్పారం,రాపాకపల్లి లోని పలు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు సందర్శించడం జరిగింది.
ఈ సందర్భంగా టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ డి కిరణ్ కుమార్ మాట్లాడుతూ 2010 కన్నా ముందు సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, పీఆర్సీ నివేదికను తెప్పించుకొని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్స్ రిలీజ్ చేయాలని, క్లాస్ కి ఒక టీచర్ని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని,సీపిఎస్ విధానం రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని కోరారు. టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవీందర్ రాజు మాట్లాడుతూ , అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇచ్చి ఉచిత వైద్యం అందించాలని, రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నెల మొదటి రోజున జీతాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం వర్తింపజేస్తూ బేసిక్ పే ఇవ్వాలని తదితర డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు, మండల బాధ్యులు డి.సురేష్, ఎ.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ

● రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో





**సి కే న్యూస్ షాద్ నగర్:నవంబర్ 12:**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గందె సురేష్ మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇంటర్మీడియట్ తొలి మెట్టు అని అన్నారు గవర్నమెంట్ కళాశాలలో చదివిన విద్యార్థులు కలెక్టర్లు ఇంజనీర్లు అయ్యారని గుర్తు చేశారు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 25000 నోట్ బుక్స్ గవర్నమెంట్ స్కూల్లో లో పంపిణీ చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాధవరావు, ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మరియు బుక్స్ కమిటీ చైర్మన్ ఎల్కుర్తి నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు మిట్టపల్లి అంజయ్య, జిల్లా యువజన సంఘం కోశాధికారి మరియు సామాజిక కార్యకర్త నీల రవీందర్, మెంబర్షిప్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది శ్రీనివాస్, ఫరూక్నగర్ మండల మాజీ అధ్యక్షులు హన్మారి మురళి, గజవాడ యశ్వంత్ రాజ్ , శివ కరుణాకర్, తలకొండపల్లి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు పి అరవింద్, గ్రామ అధ్యక్షులు కండే మధుసూదన్, సెక్రటరీ బిళ్ళ కంటి లక్ష్మణ్, కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ షణ్ముఖ రెడ్డి, కళాశాల అధ్యాపకులు కృష్ణ కాంత్, రనిషా, శ్రీనివాస్, పద్మ, యాదయ్య, గార్గేయ, సంతోష్, పరమేష్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రజాకవి అందెశ్రీకి జోహార్లు


## తెలంగాణ వికలాంగుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ మబ్బు. బాలు సంతాపం

**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్** :తెలంగాణప్రజాకవి,వాగ్గేకారుడు అందెశ్రీ హఠాన్మరణం పట్ల తీవ్ర విచారాన్నివ్యక్తంచేస్తూ.తెలంగాణ వికలాంగుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీజోహార్లు.తెలియజేస్తున్ది. ఆయనకు ప్రగాఢ సంతాపాన్ని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతినితెలియజేస్తున్నది.
తెలంగాణ యాసలో మాట్లాడే ఆయన ప్రతి మాట కూడా ఒక కవిత్వ ఒరువడిలో, ప్రాసలో పదాలు ఒదుగుతాయి. తెలంగాణ మట్టి పెళ్లల నుండి వచ్చే వాసనను గుర్తు చేస్తాయి. అయన ఒక సహజ కవి. చిన్నతనం నుండే అందెశ్రీ శ్రమజీవి ఆయన మాటలు అశు కవిత్వం. ఈ మట్టిని తొలిచుకుంటూ. విప్లవాలు లేస్తాయి అని చెబుతూ... తెలంగాణ మలిదశ పోరాటంలో ఆయన అనేక పాటలను రచించాడు. తెలంగాణ ఏ విధంగా దోపిడీ. పీడనలకు గురవుతున్నదో విషదీకరించాడు.అడుగడుగున అన్యాయానికి గురవుతున్న తెలంగాణను తట్టి లేపేందుకు ఆయన ఎంతో కృషి చేశాడు. ఎండిపోయిన బీడు భూముల పైన . తినడానికి తిండి లేక పసి పిల్లలను తెలంగాణ ప్రజలు ఏ విధంగా అమ్ముకుంటున్నారో చూసి చలించిపోయాడు . తెలంగాణ మట్టి మనుషుల కళ్ళలోని కన్నీళ్లను తడిమాడు. చెమట జీవులలో.. శ్రమ సైతం ఒక్కడిగా పనిచేశాడు. కష్టాలు కడగండ్లలో జీవితాన్ని ఈదుకుంటూ వచ్చాడు. సాధారణ జీవితాన్ని గడుపుతూ ఉన్నతమైన ఆశయాల కోసం.. సమాజ మార్పు కోసం.. విలువల కోసం.. పరితపించాడు. ప్రపంచీకరణ యుగంలో " మాయమైపోతున్న మనిషిని, మానవత్వాన్ని" గుర్తు చేశాడు. " కొమ్మ చిక్కితే బొమ్మరా.. కొలిసి మొక్కితే అమ్మ రా... " అంటూ అమ్మ యొక్క గొప్పతనాన్ని చాటాడు. తెలంగాణ పోరాటంలో ప్రాణాలర్పించిన అనేకమంది విద్యార్థుల, నిరుద్యోగుల త్యాగాలను ఎత్తిపట్టాడు. వారి అనన్య త్యాగాల మీద పురుడు పోసుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం... సాధించిన తరువాత అమరవీరుల ఆకాంక్షలకు భిన్నంగా ఎలా గడీలలో బంది అయ్యిందో చూసి ఆవేదన పడ్డాడు. దొరల తెలంగాణ మనకొద్దంటూ నినదించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రచించిన " జయ జయ హే తెలంగాణ – జనని జయ కేతనం... " అనే గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గీతంగా పాలక ప్రభుత్వాలు సైతం గుర్తించాయంటే, తెలంగాణ పట్ల ఆయనకు ఉన్న అంకిత భావాన్ని, మనం అర్థం చేసుకోవచ్చు. దోపిడికి గురయ్యే ప్రతి ఒక్కరు ప్రశ్నించాలని నిరసన తెలియజేయాలని ఆయన బలంగా నొక్కి చెప్పాడు. జీవితమంతా శ్రమజీవిగా ప్రజా కవిగా, ప్రజా వాగ్గేయకారుడుగా జీవించిన అందెశ్రీకి మరోసారి తెలంగాణ వికలాంగుల ఐక్య వేదిక జోహార్లు తెలియజేస్తున్నది. ఆయనకు ప్రగాఢ సంతాపాన్ని ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది



# డ్రగ్స్ నివారణపై చైతన్యం కలిగి ఉండాలి.

● యువత గంజాయికి దూరం ఉండాలి.
● జీవితంలో మంచి మార్గాన్ని ఎంచుకోవాలి.
● గంజాయి స్మగ్లర్లు ఉంటే మాకు తెలియజేయండి.
● గంజాయి మత్తులో ఎంజాయ్ చేయకండి.
● వేదిక పై ప్రసంగిస్తున్న భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),నవంబర్ 12,**భద్రాచలం పట్టణం డబల్ బెడ్ రూమ్ కాలనీలో పట్టణ సీఐ నాగరాజు సారథ్యంలో డ్రగ్స్ పై చైతన్యం అనే అంశంపై ఏర్పాటు చేసిన పోలీసు బృందాల కళా ప్రదర్శనలో మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో ఎటువంటి గంజాయి రవాణా జరిగిన పోలీసు వారికి తెలియజేయాలని ఆయన కోరారు యువత గంజాయి మత్తులో ఎంజాయ్ చేయొద్దని బ్రతుకుని నరకం చేసుకోవద్దని ఆయన హితవు పలికారు యువతీ యువకులు ఉన్నత చదువులు చదివి గొప్పగా ఎదగాలని తల్లిదండ్రుల శ్రమను గుర్తించి చెడు వ్యసనాలకు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని వారి శ్రమకు తగ్గ ఫలాన్ని అందించాలని విద్యార్థి దశ గొప్పదని క్రమశిక్షణగా చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని ప్రతి ఒక్కరూ గంజాయి మహమ్మారికి దూరంగా ఉండి తమ జీవితాలను బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు గంజాయి ఎవరన్నా స్మగ్లింగ్ చేస్తూ ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారిపైన కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు కళా ప్రదర్శనలో గంజాయి మత్తులో జీవితాలు ఎలా విచ్ఛిన్నం చేసుకున్నారు మనకు కళ్ళకు కట్టినట్లు పోలీస్ కళాబృందాలు వివరించాయని వారికి ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతున్నానని అంతేకాకుండా ఈ కళావేదిక్కు సహకరించిన ప్రతి ఒక్కరికి నమస్కారాలు తెలియజేస్తున్నానని ఆయన వివరించారు ఈ గంజాయి డ్రగ్స్ మహమ్మారుల చైతన్య కళా ప్రదర్శనలో పట్టణ పోలీస్ అధికారులు వివిధ కాలనీల మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ సాక్షి డిజిటల్ న్యూస్ భద్రాచలం రిపోర్టర్ గడ్డం సుధాకర్ రావు ఎమ్మార్పీఎస్ మాజీ సీనియర్ నాయకులు అలవాల రాజా మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టా శ్రీనివాసరావు వాల్మీకి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

● యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), నవంబర్ 12,** యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం కొత్తగూడెం విద్యానగర్ లోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతూ ఇల్లందు నియోజకవర్గ, టేకులపల్లి ఇల్లందు మండల పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేయాలని, రానున్న రోజుల్లో జరగబోయే జిల్లా ఎక్స్టెండెడ్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీలు కసనబోయిన రామ్మూర్తి, గులాం మతిన్, పల్లి ప్రణయ్, ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఈసం లక్ష్మణ్, జనరల్ సెక్రెటరీ తేజావత్ ఉమేష్, మండల అధ్యక్షులు పూనెం మధు, వాంకుడోత్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు చిలువేరు చంద్రశేఖర్, పూనం వెంకటేష్, పోరండ్ల నవీన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా పట్టుదలతో విజయ శిఖరాలు అధిరోహించాలి.

## ఇంచార్జ్ జనరల్ మేనేజర్ డి. వెంకట రామారావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),నవంబర్ 12,**సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా డబ్ల్యూ పి ఎస్ అండ్ జి ఏ విభాగం ఆధ్వర్యంలో 2025–26 సంవత్సరానికి గాను నిర్వహించ బడుతున్న కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు పి.వి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి.
ఈ కార్యక్రమానికి మణుగూరు ఏరియా ఇన్‌ఛార్జ్ జనరల్ మేనేజర్ డి. వెంకట రామారావు ముఖ్య అతిథిగా హాజరై, క్రీడా పతకాన్ని ఆవిష్కరించి, టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. సభను డిజిఎం (పర్సనల్) ఎస్. రమేశ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ జనరల్ మేనేజర్ డి. వెంకట రామారావు మాట్లాడుతూ… "క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయి. క్రీడల్లో ప్రతిభ చూపే క్రీడాకారులు రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారు. ఆ స్థాయిలో నిలవాలంటే నిరంతర సాధన, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరం. క్రీడాస్ఫూర్తితో పోటీలు ఆడితే తప్పక విజయాన్ని సాధించవచ్చు" అని తెలిపారు.
అలాగే సంస్థ తరపున ఉద్యోగ క్రీడాకారుల ఉత్సాహానికి తగిన ప్రోత్సాహం ఎల్లప్పుడూ అందించబడుతుందని ఆయన హామీ ఇచ్చారు. సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు కోల్ ఇండియా స్థాయిలో కూడా ప్రతిభను ప్రదర్శించి సింగరేణి కీర్తిని మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. సభ కార్యక్రమం అనంతరం ముఖ్య అతిథితో క్రీడాకారుల పరిచయ కార్యక్రమం జరిగిన తరువాత ఫుట్ బాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ పోటీల్లో సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల నుండి అనేకమంది ఉద్యోగ క్రీడాకారులు పాల్గొన్నారు. రేపు (గురువారం) జరగనున్న ఫైనల్ మ్యాచ్ అనంతరం గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.
ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ , ఎస్ఓ టు జిఎం అండ్ డబ్ల్యూ పి ఎస్ ఎన్ జి ఏ ఉపాదక్ష్యులు బి. శ్రీనివాస చారి, డిజిఎం(పర్సనల్) అండ్ డబ్ల్యూ పిఎస్ అండ్ జి ఏ చీఫ్ కో ఆర్డినేటర్ ఎస్ రమేశ్ , గుర్తింపు సంఘం ఏఐటియూసి నాయకులు మేకల ఈశ్వర్, ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , సిఎంఓఏఐ ప్రతినిధి పి. రమేశ్, ఓసి -2 సంక్షేమ అధికారి వంశీ కృష్ణ, వివిధ విభాగాల అధికారులు, స్పోర్ట్స్ సూపర్ వైజర్ కార్పొరేట్ పాసినేట్, జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అండ్ అసిస్టెంట్ స్పోర్ట్స్ సూపర్ వైజర్ జాన్ వెస్లీ, అశోక్, శ్రీ శ్రీనివాస్, రమేశ్, కో ఆర్డినేటర్ సిహెచ్. వెంకటేశ్వర్లు, ఉద్యోగ క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్ చుంచుపల్లి -1 మండల అధ్యక్షులుగా ముత్యాల రాజేష్.

● రేగా కాంతారావుకు ధన్యవాదాలు తెలిపిన చుంచుపల్లి %-%1 మండల అధ్యక్షులు ముత్యాల రాజేష్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), నవంబర్ 12,** చుంచుపల్లి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీకి కొత్త అధ్యక్షుడు -1 ముత్యాల రాజేష్ నియామకం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పార్టీ బూతు స్థాయి నుండి జిల్లా స్థాయివరకు పార్టీ నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. మాటకారి, మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ను అమలు చేయలేక చేతులెత్తిన ఈ సమయం లో, ప్రజాక్షేత్రంలో బీ ఆర్ ఎస్ కార్యకర్తలు సీనియర్ నాయకుల సమన్వయంతో ప్రజల పక్షాన నిలబడి ఆరోగ్య హామీలతో పాటు అనేక సమస్యల పై చైతన్య స్ఫూర్తిని పెంపొందిస్తున్నారు.ఈ క్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, పార్టీకి కమిటెడ్‌గా పనిచేసే నాయకుల అభిప్రాయం ప్రకారం చుంచుపల్లి -మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడిగా ముత్యాల రాజేష్ నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నందుకు ముత్యాల రాజేష్ తెలంగాణ జాతిపిత కేసీఆర్ కి, బీ ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# సామినేని స్వరాజ్యంను పరామర్శిస్తున్న విజ్జు కృష్ణన్

- సామినేని స్వరాజ్యం ను పరామర్శించిన సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు విజ్జు కృష్ణన్
- సామినేని హంతకులను వెంటనే అరెస్టు చేయాలి
- సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు విజ్జు కృష్ణన్




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు
సిపిఎం పొలిట బ్యూరో సభ్యులు, ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ విజ్జు కృష్ణన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సామినేని రామారావు భార్య స్వరాజ్యం కుమారుడు విజయ్ కుమార్ ను బుధవారం ఆయన పరామర్శించారు. సంఘటన జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. సంఘటన స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామినేని రామారావు మృదు స్వభావి అని అన్నారు. రైతు సమస్యలపై తాను రామారావు కలిసి అనేక సంవత్సరాలు పనిచేశామన్నారు. రైతు సమస్యలపై సంపూర్ణమైన అవగాహన కలిగిన వ్యక్తి ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్ నాయకులు రామారావుని అత్యంత కిరాతకంగా హత్య చేశారన్నారు. హంతకులను అరెస్టు చేసే వరకు తాము ప్రభుత్వంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఆయన వెంట తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పి జగ్గారెడ్డి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మూడ్ శోభన్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్, బొంతు రాంబాబు, సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము, సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్, తెలంగాణ రైతు సంఘం మధుర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సిపిఎం చింతకాని సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, మునికుంట్ల సుబ్బారావు కొండ్రు జానకిరామయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలి.

- ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి : సిపతి వినయ్



**సి.కే న్యూస్ నవంబర్ 12 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.** ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించాలని ఏఐఎస్ఎఫ్ మండల సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల విద్యాధికారి రాంధన్‌కి వినతిపత్రం సమర్పించారు.
తదానంతరం ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి సభ్యుడు, మండల కార్యదర్శి సిపతి వినయ్ మాట్లాడుతూ
మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరతతోపాటు ఖాళీగా ఉన్న సబ్జెక్టులకుగానూ ఉపాధ్యాయులను ఇప్పటివరకు నియమించకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాల శుభ్రత కోసం శాశ్వత అటెండర్, స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని, ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు, గ్రంథాలయాలు, నీటి సౌకర్యం లేని పాఠశాలల్లో తక్షణం మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని కోరారు.
మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చారని, ప్రభుత్వ జీవో నెంబర్ 42 ప్రకారం ఫీజుల నియంత్రణ చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్వాలిఫైడ్ టీచర్లు లేని పాఠశాలలు, ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులను గుర్తించి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, రితీష్, విజయ్, సురేష్, రాజు, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా క్షయ నివారణ అధికారి గాంధీనగర్ సందర్శన

- మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్ క్షయ వ్యాధి గ్రస్తుని గృహ సందర్శన చేసిన జిల్లా క్షయ వ్యాధి నిర్మూలనా అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు చింతకాని మండలంలోని గాంధీ నగర్ గ్రామంలో చింతకాని వైద్యాధికారి ఆల్తాఫ్ పర్యవేక్షణలో



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలంలోని పందిళ్ల పల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పరిధిలోని గాంధీనగర్ గ్రామ%శీ% లో ని మల్టీ డ్రగ్ రెసిస్టెన్స్ కేసును గృహ సందర్శించిన జిల్లా అధికారి గారు క్షయ వ్యాధి మందులు వాడుతున్న వ్యక్తికి మనోధైర్యాన్ని కల్పిస్తూ, అందుతున్న సేవల గురించి తెలుసుకుంటూ, బలమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు.
అలాగే టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాల్లోని క్షయ వ్యాధిగ్రస్తులను సందర్శించి వారికి అందుతున్న మందులతో పాటు, పేషెంట్ కి మనోధైర్యాన్ని నమ్మకాన్ని కల్పించాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని ఏ ఒక్కరికైనా ఎడతెరపి లేని దగ్గు వారం పైబడిన జ్వరాలు శరీరంలో మూడో వంతు బరువు తగ్గిపోవడం మొదలైన లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరలోని ఆరోగ్య మందిరానికి పోయి తెమడ పరీక్ష చేయించుకొని వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వ్యాధి తగ్గే వరకు ఉచిత మందులను సరఫర లభించునని తెలియజేసినారు
ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది కూడా క్షయ వ్యాధిగ్రస్తులను సందర్శించి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని తెలియచేసారు.
గ్రామం లో ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ చేసి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలకు పంపించాలని తద్వారా ప్రతి పంచాయతీని క్షయ రహిత పంచాయతీగా మరియు చింతకాని మండలాన్ని క్షయ రహిత మండలం గా తీర్చిదిద్దాల ని తెలియజేశా రూ న్యూట్రిషన్ కిట్ కూడా అందచేయడం జరిగినది. ఈ కార్యక్రమంల పిఎండిటి టిబిహెచ్ఐవి కోఆర్డినేటర్ రాజ్యలక్ష్మి టిబి నోడల్ ఆఫీసర్ హెల్త్ సూపర్ వైసర్ కృష్ణారావు , టీబి సూపర్వైజర్ ఇమామ్ ఆశాలు సఫియా ఈశ్వరి సిబ్బంది పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పటేల్ .




**నవంబర్ 12 (సి కె న్యూస్) అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.** నారాయణఖేడ్ కింగ్స్ ఫంక్షన్ హాల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన మొహమ్మద్ అన్వార్ కుటుంబాన్ని నారాయణఖేడ్ ఎంఐఎం పార్టీ కార్యాలయంలో కలుసుకుని పరామర్శించిన ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మొహీద్ పటేల్. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబానికి ఎంఐఎం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మొహీద్ పటేల్ భరోసా ఇచ్చారు.

## శ్రీ రక్షా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం.

- చింతకాని మండల కేంద్రంలో

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** బుధవారం రమణ డయాగ్నోస్టిక్స్ సెంటర్ లో శ్రీ రక్షా హాస్పిటల్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రోగులకు ఉచితంగా బి పీ,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. శ్రీ రక్ష హాస్పిటల్ వారు మాట్లాడుతూ అన్ని రకాల అత్యవసర సేవలు తమ హాస్పిటల్ లో అందుబాటులో ఉన్నాయని అత్యవసర వైద్య సేవల కోసం శ్రీ రక్ష హాస్పిటల్ ను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు .రమణ డయాగ్నోస్టిక్స్ సెంటర్ నిర్వాహకులు గడ్డం విజయ్ మాట్లాడుతూ చింతకాని మండలంలో ని ప్రజలు అన్ని రకాల రక్త పరీక్షలు కి తమ ల్యాబ్ లో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .కృప,పొలగాని




కమలాకర్,శ్రీకాంత్,రమణ డయాగ్నోస్టిక్స్ సెంటర్ యాజమాన్యం గడ్డం విజయ్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన సదస్సు



సిడిపిఓ స్వరూపరాణి

**నవంబర్ 12 (సీ కే న్యూస్)** చేగుంట ఎంపీడీఓ కార్యాలయం లో బాల్యవివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించిన సి డి పి ఓ స్వరూప, అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎంపీడీవో, తాసిల్దార్, స్థానిక ఎస్సై, ఎంఈఓ, ఎంపీ ఓ, వైద్యాధికారి,పిల్లల హక్కుల గురించి తెలియజేసి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలి అంటే వారికి సరైన పోషకాహారం, విద్య అందించాలి . ముఖ్యంగా 18 సంవత్సరాల పిల్లలు స్కూల్లోనే ఉండాలి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలి, మెదక్ జిల్లాను చేగుంట మండలం ను బాల కార్మిక నిర్మూలన మండలం గా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు, ఐసిడిఎస్ సీడీపీఓ స్వరూప మాట్లాడుతూ మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో అందరి పాత్ర తప్పనిసరి అని . ముఖ్యంగా 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలందరి వివరాలు ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తకు, పంచాయతీ సెక్రటరీలకు సమాభవన సంఘాల లీడర్లకు తెలిసి ఉండాలి అన్నారు. పట్టణ ప్రాంతంలో అయితే అంగన్వాడీ టీచర్ తో పాటు ఆశ కార్యకర్త, కచ్చితంగా తెలిసి ఉండాలి అన్నారు. మండలం పరిధిలో అయితే మండల స్థాయి కమిటీలు ఎం సి పి సి కమిటీలు, గ్రామస్థాయిలో అయితే విసిపిసి కమిటీలు బాలల పరిరక్షణ కొరకు పనిచేస్తాయి అని తెలియ చేసారు, తాసిల్దార్ శివప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే అట్టివారిపై శిక్ష తో పాటు జరిమానా విధించబడు తుందని . బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు మెడికల్ ఆఫీసర్ అన్సోద్దిన్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల తల్లి బిడ్డల మరణాలు జరుగుతాయి. లేదా పుట్టిన పిల్లలు తక్కువ బరువు పిల్లలు, తీవ్రలోప పోషణ లో వున్న పిల్లలు పుడతారు కాబట్టి బాల్యవివాహాలు చేయకూడదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన అధికారులు అందరూ బాలలకు సంబంధించిన అన్ని చట్టాలు పై, అన్ని విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న రెడ్డి , తాసిల్దార్ శివప్రసాద్ ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ అన్సోద్దిన్ .. జిల్లా బాలల సంరక్షణ అధికారి, సిబ్బంది , ఎంపీవో ప్రశాంత్,ఐసిడిఎస్ సూపర్వైజర్ సువర్ణ శైని, ఎన్జీవో ఆర్గనైజర్ యాదగిరి, పంచాయతీ సెక్రటరీలు, ప్రతినిధులు,అంగన్వాడీ టీచర్లు ఆయాలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో గ్రామసభ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గ్రామపంచాయతీ ఆఫీస్ వద్ద సాధారణ గ్రామసభ నిర్వహించారు .గ్రామ సభకు గ్రామ కార్యదర్శి బి చిరంజీవి అధ్యక్షత వహించారు. ఉపాధి హామీ పనులను నిర్వహించాలని గ్రామస్తులు కోరారు. వీధిలైట్లు అవసరం ఉన్నచోట వేయాలని గ్రామస్తులు కార్యదర్శిని కోరారు. గ్రామ సభలో ఆదాయ, వ్యయ ఖర్చులను గ్రామ కార్యదర్శి గ్రామ సభలో చదివి వినిపించారు. కార్యక్రమంలో ఖమ్మం మతికేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గవర్నమెంట్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్, ఆశాలు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు చట్ట నిత్య నేరం

- ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి,
- బాలికలను రక్షిద్దాం బాల్య వివాహాలను అరికడదాం
- సి డి పి ఓ స్వరూప రాణి




**నవంబర్ 12 (సీ కే న్యూస్) చేగుంట /** బాల్య వివాహాల నిర్మూలనకై అవగాహన సదస్సు రామయంపేట సిడిపిఓ స్వరూప రాణి ఆధ్వర్యంలో బుధవారం నాడు చేగుంట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు, సీ డి పి ఓ స్వరూప రాణి మరియు ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడుతూ, బాల్య వివాహాలు నేరం అని భారత శిక్షస్మృతి (ఐపిసి) 1860 లోని 375వ సెక్షన్ లో పేర్కొనబడింది బాల్య వివాహాలను నిరోధించడానికి మరియు బాల్య వివాహాలకు సంబంధించిన నేరాలను శిక్షించడానికి ఈ చట్టం రూపొందించబడింది,
బాల్య వివాహం అంటే ఏమిటి,
బాల్య వివాహం అంటే 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న బాలుడు మరియు 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న బాలిక యొక్క వివాహం,
బాల్య వివాహాలు చట్ట విరుద్ధం మరియు ఇది ఒక నేరం,
బాల్య వివాహాలకు సంబంధించిన నేరాలు, బాల్య వివాహం జరిపించడం, బాల్య వివాహనికి సహకరించడం, బాల్య వివాహాలకు సంబంధించిన శిక్షలు బాల్య వివాహాలు జరిపినట్లయితే 2 సంవత్సరాలు జైలు శిక్ష 100,000 రూపాయలు జరిమానా, బాల్య వివాహాలు చట్ట నిత్య నేరం బాల్యనీ రక్షించండి విద్యను ప్రోత్సహించండి బాలికలను శక్తివంతం చేయండి అని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ. స్వరూప రాణి, ఎమ్మార్వో శివ ప్రసాద్, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, ఎంపీడీవో చెన్నారెడ్డి, సూపర్వైజర్, షైనీ సువర్ణ, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, వివిధ గ్రామాల ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్స్, అంగన్వాడి ఆయలు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు,


## అన్నారుగూడెంలో ఘనంగా శ్రీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు..





**తల్లాడ, నవంబర్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం అంగన్వాడిబి7 సెంటర్ లో బుధవారం శ్రీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులకు నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమానికి ఏసిడిపిఓ నవ్య, సూపర్వైజర్ సత్యవతి హాజరై మాట్లాడుతూ గర్భిణీలు, తల్లులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అధిక మోతాదులో పోషకాలు ఉండే పెరటి తోటలో పెంచే ఆకుకూరలను తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గిరిజ, ప్రాథమికోన్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ, ఏఎన్ఎం, అంగన్వాడి టీచర్ కోపెల మీనా కుమారి, ఆయా , గర్భిణీలు బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల బస్సు లో చెలరేగిన మంటలు, తప్పిన పెను ప్రమాదం




**నవంబర్ 12 (సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాల బస్సులో చెలరేగిన మంటలు తప్పిన ప్రమాదం రామాయంపేట కు చెందిన అక్షర టెక్నో స్కూల్ కు చెందిన బస్సు విద్యార్థులను సాయంత్రం నార్సింగ్ కేంద్రంలో బస్సు ఆపగా, ఒకేసారి బస్సులో మంటలు చెలరేగాయి, బస్సులో విద్యార్థులు లేకపోవడం వల్ల విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు, ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పి వేసిన రామాయంపేట ఫైర్ సిబ్బంది,

# యక్షిత్ ను ఆశీర్వదించిన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ....

కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు, తల్లిదండ్రులు ...



**తల్లాడ నవంబర్ 12,సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....**తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన కుదురుపాక రాంబాబు స్వాతి దంపతుల కుమారుడు చిరంజీవి కుదురుపాక యక్షిత్ కు పుట్టినరోజు వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై చిన్నారి కుదురుపాక యక్షిత్ ను అక్షింతలు వేసి దీవించారు,నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోని ఉన్నత స్థితిలో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు,ఆ పార్టీ గ్రామ యువజన నాయకులు పేరసాని నరసింహారావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు,యక్షిత్ తల్లిదండ్రులు రాంబాబు, స్వాతి ఉన్నారు.


# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన లూర్ధు మాత హై స్కూల్ విద్యార్థి



**తల్లాడ, నవంబర్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండల లూర్ధు మాత పాఠశాల విద్యార్థి చరితేజ్ అండర్ 14 100 మీటర్స్ బాయ్స్ రన్నింగ్ పోటీల్లో ద్వితీయ స్థానాన్ని సంపాదించి రాష్ట్రస్థాయి క్రీడ పోటీలకు అర్హత సాధించారు ఈ సందర్భంగా విద్యార్థి చరితేజ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిస్టర్ ప్రసన్న పి ఈ టి గొల్లమందల చలపతి రావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు. చరితేజ్ ది తల్లాడ మండలం నారాయణపురం గ్రామం అవడంతో గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**తల్లాడ, నవంబర్ 12 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** గురువారం అన్నారుగూడెం ఫీడర్లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని . అన్నారుగూడెం గోపాలపేట ,నరసింహారావుపేట మరియు లక్ష్మీ నగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని తల్లాడ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు.

# శ్రీ సుందర మౌలేశ్వరస్వామి వారి ఆలయ శంకుస్థాపన మహోత్సవం

- **కాకతీయ కాలంనాటి ప్రాచీన శివాలయ పునర్నిర్మాణానికి భట్టి విక్రమార్క రూ. 2 కోట్లు మంజూరు చేసి.దేవాలయ అభివృద్ధికి తమ విలువైన సహకారం అందించడం**
- **గ్రామ ప్రజలందరికీ గౌరవకారణం.**
- **శివుని ఆరాధన మనసుని పవిత్రం చేస్తుంది..**
- **దేవాలయ నిర్మాణం గ్రామానికి దైవ కాంతి నింపుతుంది..**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ముదిగొండ మండలంలోని గంధసిరి గ్రామంలో శివభక్తుల సంకల్పంతో నిర్మాణమవుతున్న శ్రీ సుందర మౌలేశ్వరస్వామి వారి ఆలయం శంకుస్థాపన మహోత్సవం నేడు. గురువారం, 13-11-2025 న భక్తి, విశ్వాసం, ఆనందోత్సాహాల నడుమ ఘనంగా జరుగనుంది.

ఈ దివ్య కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు నందిని భట్టి విక్రమార్క హాజరై స్వయంగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్నారు.

ఈ పవిత్ర వేడుకలో ప్రతి భక్తుడు, గ్రామ ప్రజలు, కుటుంబ సమేతంగా పాల్గొని శివుని యొక్క ఆశీర్వాదాలు పొందాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము.

చింతకాని మండలం తరపున భక్తులు, అభిమానులు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ శివాలయ శంకుస్థాపన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాము.

అంబటి వెంకటేశ్వరరావు
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మత్కేపల్లి

# జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం



**వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఫెడరేషన్**

**హక్కుల సాధనకు ఉద్యమంలా పోరాడుదాం**

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, యం. సైదులు....**

**జిల్లా పూర్తిస్థాయి కమిటీ ప్రకటన..**

**షాద్ నగర్ జర్నలిస్టులకు మరికొందరికి అవకాశం..**

**సి కే న్యూస్ షాద్ నగర్:నవంబర్ 12:**జర్నలిస్టుల సంక్షేమమే టిడబ్ల్యూజేఎఫ్ ధ్యేయం అని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేరిబాయి గణేష్, యం. సైదులు అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని శంకర్పల్లి మండల కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలో తీసుకున్న తీర్మానాలను జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ప్రధాన ఎజెండా అంశాలుగా చేర్చుకొని సుదీర్ఘంగా వాటిపై చర్చించారు. మహాసభ తీర్మానాలపై జర్నలిస్టులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వర్కింగ్ జర్నలిస్టుగా పని చేస్తున్న వారికి దక్కాల్సిన అక్రిడేషన్ కార్డులు పక్కదారి పట్టకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆపద ఉన్న సరైన సమయంలో స్పందించి యూనియన్ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జర్నలిస్టుల పిల్లలకు రాయితీతో కూడిన విద్య అందించేందుకు మరింతగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ముఖ్యంగా ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు సమస్యలను పరిష్కరించే దిశగా భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం 43 మందితో జిల్లా పూర్తి స్థాయి కమిటీని జిల్లా కార్యదర్శి మైలు సైదులు ప్రకటించారు.

**కమిటీలో షాద్ నగర్ జర్నలిస్టులకు అవకాశం**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా గౌరవాధ్యక్షులుగా లట్టుపల్లి మోహన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా భవాని వేణుగోపాల్ , మన్సూర్ అలీ ఖాన్ ల పేర్లు గతంలో ప్రకటించిన సంగతి విధితమే. తాజాగా జిల్లా సహాయ కార్యదర్శిగా లక్కాకుల రమేష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా సాక్షి శ్రీశైలం, జిల్లా ప్రచార కార్యదర్శిగా నరసింహారెడ్డిలను ప్రకటించారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వద్దు ఎమ్మిగనూరు లో వైసీపీ

**భారీ నిరసన ర్యాలీ విజయవంతం.**




**ఎమ్మిగనూరు టౌన్, సి కే న్యూస్ నవంబర్ 12,**కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ కుట్రపై కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు పట్టణంలో ఎమ్మిగనూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి తెర్నెకల్ సురేందర్ రెడ్డి పాల్గొని రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో వేలాదిమంది విద్యార్థులు, యువత,నియోజకవర్గం పరిధిలోని పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజా సంఘాలతో కలసి నిర్వహించిన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వద్దనే నినాదాలతో చేపట్టిన భారీ భారీ ర్యాలీ విజయవంతం అయింది. ముందుగా పట్టణంలోని స్థానిక మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డి నివాసం నుండి వైఎస్సార్ సర్కిల్, సోమప్ప సర్కిల్ మీదుగా తహాశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల తహాశీల్దార్ కు వినతి పత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు బసిరెడ్డి మాట్లాడుతూమాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య హక్కును పవిత్ర ధర్మంగా భావించి, పేద విద్యార్థుల కలలను నిజం చేసే 17 మెడికల్ కళాశాలలను స్థాపించారని,కానీ సీఎం చంద్రబాబు తెచ్చిన పీపీపీ విధానం అంటే పీపుల్,పాలిటిక్స్,ప్రైవేటు కలయిక కాదని, ఇది ప్రజా సంపదను ప్రైవేట్ కౌలు కట్టడమేనని ధ్వజమెత్తారు. ప్రజల కష్టార్జిత పన్ను సొమ్ముతో నిర్మించిన మెడికల్ కళాశాలలను కొందరు ధనవంతుల కబ్జాలోకి వెళ్లనివ్వమని,ప్రజల ప్రాణాలపై వ్యాపారం చేసే ఈ దుస్థితికి వ్యతిరేకంగా, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా విప్లవం ప్రారంభమవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, ఎమ్మిగనూరు నుండి ప్రారంభమైన ఈ ఉద్యమం రాష్ట్రాన్ని కదిలించే సునామీగా మారుతుందని, కోటి సంతకాల యజ్ఞం ద్వారా ప్రజల గళం గడప దాకా వినిపించే వరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, ప్రజా విద్యార్థి సంఘాలు, మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు వార్డు ఇన్చార్జిలు మండలాల అధ్యక్షులు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు వార్డు మెంబర్స్ రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు, జిల్లా విభాగల నాయకులు, నియోజకవర్గం విభాగాల నాయకులు, మండల విభాగాల నాయకులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం1 - బ్రాంచ్ లో

# ఫిట్ ఇండియా కార్యక్రమం

ఈ రోజు శ్రీ చైతన్య స్కూల్, ఖమ్మం వన్ బ్రాంచ్‌లో “స్మార్ట్ లివింగ్” కార్యక్రమం లో భాగంగా ఫిట్ ఇండియా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ నేత్ర వైద్య నిపుణురాలు డా. నేహా గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండడం ఎంత ముఖ్యమో, శారీరక దారుఢ్యం వ్యక్తిత్వ వికాసానికి ఎలా దోహదపడుతుందో ఆమె తన ప్రసంగంలో వివరించారు.విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. స్మార్ట్ లివింగ్ కార్యక్రమం కింద నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం మరియు ఎలక్యూషన్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య , డిజిఎమ్ చేతన్ మాధుర్ , ప్రిన్సిపాల్ నివేదిత , వైస్ ప్రిన్సిపల్ యాచమనేని శశాంక్ , డీన్ చంద్రశేఖర్ , ఇన్‌చార్జ్ శ్రీనివాస్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



ప్రిన్సిపాల్ నివేదిత విద్యార్థులకు ఫిట్‌గా ఉండటం ఎంత అవసరమో, అది వారి భవిష్యత్తు జీవన శైలిపై ఎలా ప్రభావం చూపుతుందో తన ప్రసంగంలో వివరించారు.

# ఉద్యోగుల ఖిల్లా సరంపేట తండా

**నల్గొండ, నవంబర్ 12,**

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని సరంపేట తండా.. చుట్టుపక్కల గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది. 230 మంది ఓటర్లున్న ఈ తండాలో 190 మంది ఉద్యోగులున్నారు. వీరిలో 120 మంది ప్రభుత్వ ఉద్యోగాలుసాధించారు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ తండా, చదువు విలువను గుర్తించి, తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించి, ఉద్యోగాల దిశగా ప్రోత్సహించింది. కొన్ని కుటుంబాల్లో ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు కూడాఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉద్యోగులు ఉండటం నిజంగా విశేషం.ప్రభుత్వం ఉద్యోగం.. మాట వినిపిస్తే చాలా నిరుద్యోగులు ఆశగా చూస్తారు. నూటికి 90 మంది యువత ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యంగా పెట్టుకుని ఆదిశగా ఏళ్లతరబడి ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే మనం ఎంత కష్టపడ్డా.. చివరకు ఎంతో కొంత అదృష్టం లేకపోతే ఉద్యోగం రావడం కల్ల. ఒకప్పుడు ఊరిలో ఒకరో, ఇద్దరో ప్రభుత్వ ఉద్యోగులు ఉండేవారు. కానీఇప్పుడు ఆ పరిస్థితి మారింది. గ్రామాల్లో కూడా పదుల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగులు కనిపిస్తున్నారు. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు కూడా ప్రభుత్వ ఉద్యోగం సాధిస్తున్నారు. ఈ క్రమంలో ఓ తండా గురించిఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. అక్కడ 230 మంది ఓటర్లు ఉంటే.. సుమారు 80 శాతం మంది అంటే 190 మంది ఉద్యోగులు ఉన్నారు. మరో ఆశ్చర్యకరమైన అంశం ఏంటంటే.. వీరిలో 120 మందిప్రభుత్వ ఉద్యోగులు కావడం విశేషం. ఆ తండా వివరాలు..ఆ తండాలో 76 ఇళ్లు ఉండగా.. మొత్తం 230 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 190 మంది వరకు ఉద్యోగులున్నారు. వీరిలో 120 మంది ప్రభుత్వఉద్యోగులు కావడం గమనార్హం. ఇంతకు ఇది ఏ తండా అంటే.. అదే నల్గొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలోని సరంపేట తండా. ఒకప్పుడు ఈ తండాలో ఉండే వారికి జీవనాధారం వ్యవసాయమే. అయితే ఆతల్లిదండ్రులకు చదువు విలువ బాగా తెలుసు. అందుకే ఎంత కష్టమైనా సరే.. తమ పిల్లలను బాగా చదివించాలని నిర్ణయించుకున్నారు. అందుకు తగ్గట్టుగానే.. ఈ తండా పిల్లలు కూడా తల్లిదండ్రులతో పాటు వ్యవసాయ



పనులకు వెళ్తూ, చదువుకునే వారు.ఆ తర్వాత ఉన్నత విద్య కోసం మర్రిగూడ, హైదరాబాద్ వచ్చారు కొందరు. ఈక్రమంలో 1968లో తొలిసారి తండా వాసి ఒకరు ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ఆయనే మూడావత్‌జగారం. అతడు సర్కార్ టీచర్ ఉద్యోగం సాధించారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని తండాలోని మిగతా వారు.. ప్రభుత్వ ఉద్యోగం సాధించే దిశగా అడగులు వేశారు. అలా తండాలో ప్రతి ఏటా ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్యపెరుగుతూ వస్తోంది. ప్రస్తుతం తండాలో 230 మంది ఓటర్లుంటే అందులో 120 మంది ప్రభుత్వ, 70 మంది వరకు ప్రైవేటు ఉద్యోగాలు ఉన్నారు. మిగతా వారు వ్యవసాయం, వ్యాపారాలు చేస్తున్నారు.తండాలోని కొన్ని ఇళ్లలో ఒక్కో ఇంటి నుంచి ఇద్దరు, ముగ్గురు కూడా ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులూ ఉన్నారంటే అతిశయోక్తి కాదు. కొందరు పదవీ విరమణ పొందారు. తండా వాసులు.. జిల్లా స్థాయి అధికారి నుంచి నాలుగో తరగతి ఉద్యోగివరకు.. వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. వీరంతా వేర్వేరు ప్రాంతాల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే వీరంతా ప్రతి సంవత్సరం దసరా, ఇతర పండగల సందర్భాల్లో గ్రామానికి వచ్చి అంతా కలిసి సంతోషంగా పండుగజరుపుకుంటారు. పల్లె అంటే కేవలం వ్యవసాయం మాత్రమే గుర్తొచ్చే పరిస్థితుల్లో ఈ ఊరు కొలువుల ఖిల్లాగా మారడం నిజంగా విశేషం అంటున్నారు

# తురగ పేరుతో ...మిల్లర్ల దోపిడి



**నిజామాబాద్, నవంబర్ 12,**

రైస్ మిల్లర్లు రైతుల నిండా ముం చుతున్నారు. తరుగు పేరిట నిలువు నా... దోచేస్తున్నారు. ఆరుగాలం కష్టం చేసి పండించిన పంటను నానా సాకులు చెబుతూ అన్న దాతలను మోసం చేస్తున్నారు. ఉమ్మడినిజాంబాద్ కామారెడ్డి జిల్లాలో రైస్ మిల్లలాగడాలు మితిమీరి పోతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యాన్ని తరలించినప్పటికీ కొనుగోలు చేసే పరిస్థితి లేక రైతులు అగచాట్లు పడుతున్నారు.రైస్ మిల్లర్ల పై విజిలెన్స్అధికారులు దృష్టి పెట్టినట్లు తెలు స్తోంది. అధికారుల అండదండలతోటే ఈ తతంగం కొనసాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ ప్రభుత్వం ఆదేశించినప్పటికీ, రైస్ మిల్లర్లు రైతులను వేధించడం మాత్రం ఆపడం లేదు. ట్రేడింగ్ నాట్ ట్రేడింగ్ రైస్ మిల్లులు కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్నప్పటికీ, ట్రేడింగ్ రైస్ మిల్లులు మాత్రం ధాన్యం కొనుగోలు విషయంలోఅవకతవకలకు పాల్పడుతున్నట్లు రైతులు ఆరోపిస్తు న్నారు.ధాన్యం తడిసిందని, వడ్ల రంగు మారిందని రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు అన్నదాతల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యంతరలించినప్పటికీ, వాటిని రైస్ మిల్లు లోకి ప్రవేశానికి అనుమతి ఇవ్వకుండా రోజుల తరబడి వాపోతున్నారు. బీర్కూర్, నసురుల్లాబాద్, రుద్రూర్ ప్రాంతాలకు చెందిన రైస్ మిల్లుల యాజమాన్యాలు రైతుల పట్లమోసపూరిత వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు కర్షకులు కంటనీరు పెడుతున్నారు.రైస్ మిల్లర్ల ఆగడాలను అరికట్టేందుకు విజిలెన్స్ అధికారులు దృష్టి సాధించినట్లు తెలుస్తుంది. రైతులను ఇబ్బంది పెడుతున్నవిషయాలను పరిగణలోకి తీసుకుని మిర్రర్లు చేస్తున్న తీరుతెనులపై ఆరా తీసినట్లు సమాచారం. ప్రభుత్వం రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి మి ల్లింగ్ అనంతరం పౌరసరఫరాల శాఖకు సరఫరా చేసేందుకుఅనుమతులను జారీ చేసింది. కానీ మిల్లర్లు రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యాన్ని తామే స్వయంగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నట్లు రైతులు వాపోతున్నారు. ఈ విషయంలో పలు ఆరోపణలు రావడంతోవిజిలెన్స్ అధికారులు మిల్లర్లపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం ఉమ్మడి నిజాంబాద్ జిల్లాలోని రైస్ మిల్లర్లు తమ అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు మీడియాను సైతం లోబర్చుకునేప్రయత్నాలు చేస్తున్నారు. అక్రమాలు బయట రాకుండా మీడియాలో కథనాలు వెలువడకుండా ఉండేందుకు మీడియా ప్రతినిధులను నయానో భయానో అప్పజెప్తూ తమ దందాలు కొనసాగించుకునేం దుకు ప్రయత్నాలుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం కూడా విజిలెన్స్ అధికారుల దృష్టికి వెళ్లింది.విలేకరులను మచ్చిక చేసుకుని రైస్ మిల్లర్లు తమ వ్యాపారాలను ఏలాంటి అడ్డంకులు రాకుండా చూసుకునేందుకు ప్రయత్నాలుచేస్తున్నట్లు సమాచారం. అందులో భాగంగా బీర్కూర్, నసరులబాద్, రుద్రూర్ ప్రాంతాలకు చెందిన ట్రేడింగ్ రైస్ మిల్లుల యజమానులు పై విధంగా ప్రయత్నాలు చేస్తూ, ఇటు మీడియాను, అటు అధికారులను తలాపాపం తిల పిడకదన్న చందంగా అప్పజెప్తున్నట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు సైతం సహకారాన్ని అందిస్తున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. మిల్లర్ల యజమానులపైవిజిలెన్స్ అధికారులు ఎలాంటి చర్యలకు పాల్పడతారో..వేచి చూడాల్సిందే.

## రెండు రోజుల్లో పెళ్లి యువకుడు ఆత్మహత్య

ఎడపల్లి మండలం మంగళ పహాడ్ లో విషాదం నెలకొంది. ఈ నెల 13 న పెళ్లి కావాల్సిన పెళ్లి కొడుకు ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రతాప్ గౌడ్ చెట్టుకు ఉరివేసుకున్నాడు. కుటుంబకలహాలే కారణమని బంధువులు అంటున్నారు. ప్రతాప్ కు నస్రుల్లా బాద్ కు చెందిన యువతి తో పెళ్లి నిశ్చయం చేసారు పెద్దలు. పెళ్లి కొడుకు ఆత్మహత్య తో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది.

## ఎమ్మెల్సీ కవిత భారీ కటౌట్ సహా ఫ్లెక్సీలు బ్యానర్లు తొలగింపు

బుధవారం నాడు నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటన ఉంది. ఉదయం దర్వేశ్పురం ఎల్లమ్మ ఆలయంలో పూజలు అనంతరం.. నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వఆసుపత్రికి రానున్నారు. హాస్పిటల్ లో మౌలిక సదుపాయాల కల్పన పరిశీలించి.. రోగులతో స్వయంగా మాట్లాడనున్నారు. అయితే.. కవిత రాక సందర్భంగా.. పట్టణంలో ఏర్పాటుచేసిన భారీ హోర్డింగ్ ను గుర్తుతెలియనివ్యక్తులు కూల్చేశారు. అనంతరం.. టౌన్ లో రోడ్ల మధ్యన కేర్ స్తంభాలకు పెట్టిన ఫ్లెక్సీలు, బ్యానర్లు మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈరోజు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ లోని క్యాంప్ ఆఫీస్ కి రానున్నారు.స్థానికంగా పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం.. ధాన్యం కొనుగోలు మీద అధికారులతో రివ్యూ చేయనున్నారు. మంత్రి రాక సందర్భంగానే పట్టణంలోని కవిత బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించినట్టు జాగృతినేతలు ఆరోపిస్తున్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

సదాశివపేట పట్టణ బైపాస్ రోడ్డు పై కారు ప్రమాదం లో ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమం గా వుంది. మంగళవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. కారు బొంబాయి నుండి హైదరాబాద్ వస్తుంది. గుర్తుతెలియని ముందు వాహనాన్ని కారు ఢీకొట్టినట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గాజువాక ఎంఈవో సస్పెండ్

గాజువాక మండలం ఎంఈవో విశ్వనాథను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు. మహిళా టీచర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు, ప్రభుత్వం నుంచి స్కూల్స్ కి అందే గ్రాంట్స్ ను పక్కదోవ పట్టిస్తూ, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్న మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ విశ్వనాథం పై అధికారులు చర్యలు తీసుకున్నారు...

## హిందువులు తీవ్రవాదులా

వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో తాత్కాలికంగా భక్తుల దర్శనాలు నిలిపివేత పై బిజెపి నిరసన, ఆందోళనకు దిగింది. ఆలయ విస్తరణ పనులపై దేవాదాయశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సరైన క్లారిటీఇవ్వడం లేదని బిజెపి నాయకులు ప్రతాప రామకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేసారు. ఏడాదికాలంగా దేవాలయ విస్తరణ పై ఎపిసోడ్ నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేసారు. రాత్రికి రాత్రి పోలీస్ బందోబస్తు పెట్టి రేకులతోఫెన్సింగ్ పెట్టి రాజన్న ఆలయాన్ని మూసివేయడంపై మండిపడ్డారు. హిందువులు ఉగ్రవాదులా, తీవ్రవాదులా అంటూ రామకృష్ణ ప్రశ్నించారు. సమ్మక్క జాతర సందర్భంగా వేములవాడ కు వచ్చే భక్తులకు ఆటంకాలుకలిగించకుండా దర్శనాలు కల్పించాలని డిమాండ్ చేసారు.గుడిలో దర్గాను తొలగిస్తారా లేదా స్పష్టం చేయాలి. దర్గాను తొలగిస్తేనే ఆలయ ఆవరణలోని కోటిలింగాలను ముట్టుకోవాలని అన్నారు.

## వాయిసెస్ ఆఫ్ జాయ్ వేడుకలు

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ రావూస్ ఇఎన్ కోక్లీయర్ ఇంప్లాంట్ సెంటర్ ‘వాయిసెస్ ఆఫ్ జాయ్’ పేరుతో స్ఫూర్తిదాయక వేడుకను నిర్వహించింది. వినికిడి కోల్పోయి మళ్లీ ధ్వనిని వినగలుగుతున్న200 మందికి పైగా చిన్నారుల విజయ గాథలు ఈ వేడుకలో ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అతిథిగా పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని హాజరై పిల్లల ఉత్సాహాన్ని, బృందం అంకితభావాన్ని ప్రశంసించారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీ రావు మాట్లాడుతూ.. తాము శస్త్రచికిత్సలు చేయడం మాత్రమే కాదు, వారిలో తిరిగి ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా చిన్నారుల ర్యాంప్ వాక్, సంగీతం, నృత్యాలువిశేషంగా అలరించాయి. అంతేకాకుండా పిల్లల జీవితాలను మార్చిన కోక్లియర్ ఇంప్లాంట్ ప్రయాణాన్ని చూపిస్తూ ఒక చిన్న డాక్యుమెంటరీని ప్రదర్శించారు. ప్రారంభ వినికిడి జోక్యం ప్రాధాన్యతను చాటి చెప్పిన ఈకార్యక్రమం, వైద్య సేవలకు మించిన మానవీయ భావాన్ని ప్రతిబింబించింది. డాక్టర్ రావూస్ ఇఎన్టి ఐదేళ్లలోపు పిల్లలకు ఉచిత కోక్లియర్ ఇంప్లాంట్ శస్త్రచికిత్సలతో ప్రతి చిన్నారికీ ఒక స్వరం’ అనే లక్ష్యాన్ని ముందుకుతీసుకెళ్తుంది.

## బావపై కత్తితో దాడి

బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధి సంచారపురి కాలనీలో నిన్న రాత్రి సయ్యద్ జునైద్ అనే వ్యక్తిపై సమీప బంధువులు హత్యాయత్నం చేశారు.కుటుంబ కలహాలతో సొంత బావపై అతని బామ్మర్ది సోహైల్, అతిహ్, రఫీక్ ఖాద్రి లు కత్తులతో దాడికి పాల్పడ్డారు. రాత్రి సమయంలో ఇంట్లోకి చొరబడి విచక్షణారహితంగా కత్తులతో దాడికి పాల్పడడంతో సయ్యద్ జునైద్ మెడపై తీవ్ర గాయాలు కాగా అతన్ని స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. జునైద్ తన భార్యను తరచూ వేదింపులు, ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నాడన్న కోపంతోనే దాడికి పాల్పడినట్లు దాడి చేసిన వారు పోలీసులు ఎదుట ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత కొంతకాలంగా వేధింపులు ఎక్కువ కావడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇదే విషయమై జునైద్ మాట్లాడుతూ తనపై అక్రమంగా వరకట్న వేధింపుల కేసు పెట్టి తనను తన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించాడు. తనతో పాటు తన కుటుంబ సభ్యులను హత మారుస్తామని హెచ్చరిస్తూ పక్క ప్రణాళిక ప్రకారమే తనపై దాడికి పాల్పడ్డారని అన్నారు. బాధ్యులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన బోయిన్ పల్లి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. దాడికి సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి.

## శభాష్ రేవంత్..



ముఖ్యమంత్రి అయినంత మాత్రాన దర్బార్లో ఉండాల్సిన అవసరం లేదు. రాజమహల్ లో సకల సౌకర్యాలు అనుభవించాల్సిన పనిలేదు. ప్రజలు ఓట్లు వేస్తే గెలిచాడు కాబట్టి.. ప్రజలకు అందుబాటులో ఉంటే సరిపోతుంది. కష్టాలను, కన్నీళ్లు తుడిచి నేను ఉన్నానని భరోసా ఇస్తే ఆ నాయకుడిని పదికాలాలపాటు ప్రజలు కంటికి రెప్పలా చూసుకుంటారు.. నవీన్ పట్నాయక్, మనోహర్ పారికర్, బుద్ధదేవ్ భట్టాచార్య.. ఇలా చెప్పుకుంటూ పోతేఎంతోమంది.. వాస్తవానికి ముఖ్యమంత్రి పీఠం అనేది అత్యంత సవాళ్లతో కూడుకున్న స్థానం. అటువంటి స్థానానికి చాలామంది వన్నె తీసుకొచ్చారు.. తన పాలనదక్షతో.. అద్భుతమైన వ్యవహార శైలితో ఆకట్టుకున్నారు.తెలుగు రాష్ట్రాల విషయానికొస్తే కొంతమంది ముఖ్యమంత్రి గొప్ప పరిపాలన అందించి ప్రజల మన్నన పొందారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనతను కేసీఆర్ పొందారు.కెసిఆర్ రెండు పర్యాయాలు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే ఉద్యమ సమయంలో ఆయన ఎటువంటి ధోరణి అయితే అవలంబించారో%ౌ% ముఖ్యమంత్రి అయిన తర్వాత అంతకుమించి అనే స్థాయిలో ప్రజలకు దూరంగా ఉన్నారు. అయితే ప్రగతిభవన్ లేదా వ్యవసాయ క్షేత్రంలో ఉండేవారు. ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదు. కొన్ని సందర్భాలలో సొంత మంత్రులకు కూడా ఆయన అపాయింట్మెంట్ ఇచ్చేవారు

కాదు. అప్పట్లో హోం శాఖ మంత్రి మహమూద్ ఆలిని కూడా ఆయన ఫామ్ హౌస్ గేట్ నుంచి బయటికి పంపించారు. ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ పరిపాలన కాలంలో జరిగిన ఉదంతాలు చాలానే ఉన్నాయి. అందువల్లే తెలంగాణ ప్రజలు మూడోసారి కెసిఆర్ నాయకత్వాన్ని నమ్మలేదు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రజలకు దూరంగా ఉన్న విధానం.. ఇతర వ్యవహారాలను పరిశీలించిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. సాధ్యమైనంతవరకు ప్రజలకు దగ్గరగా ఉండడానికి ప్రయత్నిస్తున్నారు. హంగు ఆర్భాటాలకు పెద్దగా ప్రయారిటీ ఇవ్వడం లేదు. తాజాగా ప్రజా కవి అందెశ్రీ చనిపోతే.. ఆయన పాడెను మోశారు. అంత్యక్రియల ప్రారంభం నుంచి చివరి వరకు ఆయన అక్కడే ఉన్నారు. అంతేకాదు అందెశ్రీ భార్యను ఓదార్చి అనునయించారు. తాను అండగా ఉంటానని ఆమెకు భరోసా ధైర్యం కల్పించారు. రేవంత్ చేసిన పని చివరికి గులాబీ పార్టీనేతలకు కూడా నచ్చింది. బిజెపి నాయకులు కూడా రేవంత్ చేసిన పని పట్ల అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. పరిపాలనపరంగా.. విలేకరుల సమావేశాల్లో మాట్లాడే మాటలపరంగా రేవంత్ రెడ్డి కొంతమందికినచ్చకపోవచ్చు. కానీ కొన్ని సందర్భాలలో ఆయన ప్రత్యర్థులకు కూడా నచ్చుతాడు. మంగళవారం చేసిన పని కూడా అటువంటిదే.

### కనీసం పోటీ ఇవ్వలేకపోయిన కమలం

## సర్వేలు తేల్చి చెప్పిన నిజం

లంగాణ రాష్ట్రంలో ఎంతో ఉత్కంఠ కలిగించిన జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు పూర్తయ్యాయి. గడిచిన కొద్దిరోజులుగా గులాబి, కషాయం, కాంగ్రెస్ పార్టీలు ఈ నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం చేశాయి.

మూడు పార్టీల కీలక నాయకులు ఒకరి మీద ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. గులాబీ పార్టీ అయితే సోషల్ మీడియాలో రెచ్చిపోయింది.. కాంగ్రెస్ పార్టీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. గులాబీ పార్టీ కార్యనిర్వాహకఅధ్యక్షుడు కేటీఆర్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.. పలు న్యూస్ చానల్స్ కు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగే ఉప ఎన్నికలో వచ్చే ఫలితాన్ని తెలంగాణప్రజలు ఇచ్చే రెఫరెండం అని ఆయన పేర్కొన్నారు.సుమారు నాలుగు లక్షలకు పైచిలుకు ఓటర్లు ఉన్న జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మంగళవారం పోలింగ్ జరిగింది.. రహమత్ నగర్ నుంచి మొదలుపెడితే బోరబండవరకు ఎన్నికల సంఘం అత్యంత కట్టుదిట్టంగా వ్యవహరించింది.. పోలింగ్ శాతం అధికారులు అంచనా వేసినట్టుగా నమోదు కాకపోయినప్పటికీ.. మంగళవారం పొద్దుపోయే వరకు పోలింగ్ జరిగింది. కొన్ని ప్రాంతాలలోకాంగ్రెస్, గులాబీ పార్టీ నాయకుల మధ్య గొడవలు జరిగాయి. రెండు పార్టీలకు సంబంధించిన నాయకులు పరస్పరం ఎన్నికల సంఘం అధికారులకు ఫిర్యాదు చేశారు. అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.పోలింగ్ ముగిసిన తర్వాత సుప్రీంకోర్టు మార్గ దర్శకాలకు అనుగుణంగా కొన్ని సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి.. ఇందులో మెజారిటీ సంస్థలు జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో గెలిచే అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఉందనిస్పష్టం చేశాయి..

చాణక్య స్ట్రాటజీస్ అనే సంస్థ వెల్లడించిన ఎగ్జిట్ పోల్ లో కాంగ్రెస్ పార్టీకి గెలిచే అవకాశాలు 46%, గులాబీ పార్టీకి గెలిచే అవకాశం 41 శాతం, భారతీయ జనతా పార్టీకి ఆరు శాతం అవకాశం ఉందని పేర్కొంది.పీపుల్స్ పల్స్ అనే సంస్థ కాంగ్రెస్ పార్టీకి గెలిచే అవకాశం 48%, గులాబీ పార్టీకి 41 శాతం, బిజెపికి ఆరు శాతం ఉందని తేల్చింది.స్మార్ట్ పోల్ అనే సంస్థ కాంగ్రెస్ పార్టీకి 48.2, గులాబీ పార్టీకి 42.1 శాతం , భారతీయ జనతా పార్టీకి ఆరు శాతం గెలిచే అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేసింది.నాగన్న సర్వే కాంగ్రెస్ పార్టీకి 47%, భారత రాష్ట్ర సమితికి 41 శాతం, బిజెపికి 8 శాతం గెలిచే అవకాశాలు ఉన్నాయని పేర్కొంది.

## జెట్టక్క వెళ్ళిపో.. లక్ష్మీదేవి రా..

:ఇంటిలో ఉన్న కీడు.. ఊర్లో ఉన్న కీడు అంతా వెళ్లిపోవాలి... జెట్టక్క వెళ్ళిపో.. జెట్టక్క వెళ్ళిపో.. లక్ష్మీదేవి రా.. లక్ష్మీదేవి రా.. ఏంటి.. వింటుంటే వింతగా అనిపిస్తుంది కదూ..! అవును ఇది నిజమే... ఇలా నిర్మల్ జిల్లాలోఖానాపూర్ గ్రామస్తులు మొత్తం ఊరంతా చిన్న పెద్దలతో కలిసి పాత దుస్తులు వేసుకొని, పాత చీపుర్లు, చాటలతో ఒకరినొకరు కొట్టుకుంటూ ఊరి పొలిమేర్ల వరకు వెళ్ళారు.అందరూ కలిసి ఈ పాత వస్తువులతో.. జెట్టక్క

వెళ్లిపో.. లక్షిదేవి రా.. అంటూ కేకలు వేస్తూ నృత్యాలు చేస్తూ.. ఊరి పొలిమేర వరకు వెళ్ళి వాటిని అక్కడే ఊరి పొలిమేరలో పడేశారు. అయితే ఇలా ఎందుకు చేస్తారంటే..? గ్రామానికి పట్టిన కీడు అంటే తెలంగాణ భాషలోకీడు ను జెట్ట చేస్తూ అంటుంటారు. అలా సంప్రదాయంగా జెట్టక్క అంటారు. అయితే గ్రామంలో ఉంటున్న అందరి ఇళ్లలోని కీడు, గ్రామం మొత్తం కీడు అంతా వెళ్ళిపోవాలి... జెట్టక్క తొలగిపోయి ఏడాదంతా ప్రజలంతా

సుఖ శాంతులతో జీవిస్తారని, దీర్ఘ కాలిక సమస్యలకు తావుండదని ఈ వింత ఆచారం పలు గ్రామాల్లోనూ కొనసాగిస్తున్నారు.

# కంటి చూపును కాపాడే ఆహారాలు ఇవి..!

### చేపలు, కోడిగుడ్లు మంచివి

### క్యారెట్లు, పాలకూర, బాదం గింజలు తీసుకోవచ్చు

### వీటిల్లో కంటిని కాపాడే ఇంగ్రెడియంట్లు



సర్వేంద్రియానాం నయనం ప్రధానం. మన శరీరంలో కళ్లకు ప్రాధాన్యం ఎంతో ఉంటుంది. కావాల్సిన పోషకాలు అందేలా చూసుకుంటే చాలు.. కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకోవచ్చు. అలాగే, కంటి నరాలపై ఒత్తిడి లేకుండా చూసుకోవాలి. మధుమేహం, బీపీ ఉన్న వారు వాటిని నియంత్రణలో పెట్టుకుని, పోషకాహారం అందించడం ద్వారా కంటిచూపు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పోషకాలంటే విటమిన్ ఏ, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అందించాలి.

కంటి చూపు ఎందుకు తగ్గుతుంది? అనే దానికి వయసు పెరగడం ఒక కారణం. ఫోన్లు, కంప్యూటర్ల స్క్రీన్లను గంటల తరబడి చూస్తుంటే కంటికి విశ్రాంతి తగ్గి, నష్టం జరుగుతుంది. ఇవి కాకుండా ఒత్తిడి, పోషకాల లేమితోనూ కంటి చూపు మసకబారుతుంది.

**చేపలు**

కంటికి చేపలు ఎంతో మంచి చేస్తాయి. చేపల్లోనూ సాల్మన్ రకం మంచివి. వీటిల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వులు. కనుక ఇవి చెడు కొవ్వులను తగ్గిస్తాయి. కళ్లు పొడిబారిపోకుండా, రెటీనాకు మేలు చేస్తాయి.

**బాదం గింజలు**

ఆల్మండ్స్ లో విటమిన్ ఈ తగినంత ఉంటుంది. ఇది కంటికి రక్షణనిస్తుంది. వయసు మీరడం వల్ల వచ్చే మాక్యులర్ డీజనరేషన్ నుంచి కాపాడుతుంది. అయితే, రోజులో బాదం గింజలను ఎక్కువ కాకుండా తీసుకోవాలి. అంటే ఒకేసారి మితిమీరి తినకూడదు.

**గుడ్లు**

కోడి గుడ్లలో విటమన్ ఏ, లూటిన్, జియాక్సాంతిన్, జింక్ ఉంటాయి. విటమిన్ ఏ కంటి కార్నియాకు ఎంతో అవసరం. కంటిలో కనిపించే ఉపరితలాన్ని కార్నియాగా పేర్కొంటారు. లూటిన్, జియాక్సాంతిన్ కంటికి సమస్యలు రాకుండా రక్షణనిస్తాయి. రెటీనా ఆరోగ్యానికి జింక్ సాయపడుతుంది. లూటిన్, జియాక్సాంతిన్ ను మన శరీరం తయారు చేసుకోలేదు. పాలకూరలోనూ ఇవి లభిస్తాయి.

**క్యారెట్లు**

క్యారెట్లలోనూ విటమిన్ ఏ పుష్కలంగా లభిస్తుంది. పైన చెప్పుకున్న ప్రయోజనాలకు అదనంగా, ఇన్ఫెక్షన్ల నుంచి కూడా విటమిన్ ఏ రక్షణనిస్తుంది.

నానబెట్టిన బాదం గింజలను రోజూ ఉదయం తినాలి

పొద్దున్నే నిమ్మరసం కలిపిన నీరు తాగాలి

స్ట్రెచింగ్ వ్యాయామాలతోనూ మంచి ఫలితాలు



# ఇలా చేస్తే.. జీర్ణక్రియకు తిరుగుండదు!

నేడు మారిన జీవనశైలి వల్ల ఎంతో మంది జీర్ణ సంబంధిత సమస్యలను ఎదుర్కొంటున్నారు. మన జీర్ణ వ్యవస్థ శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలను సంగ్రహిస్తుంది. వ్యర్థాలను తొలగిస్తుంది. నోటి నుంచి పేగుల వరకు ఈ వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యం ఉంది. కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలతో తిన్నది వంటికి కూడా పట్టదు. బరువు తగ్గుతారు. ఈ సమస్యల నుంచి బయట పడేందుకు, జీర్ణశక్తిని పెంచుకునే ఉపాయాలు ఉన్నాయి.

**బాదం గింజలు**

బాదం గింజల్లో మంచి పోషకాలు ఉంటాయని తెలిసిందే. విటమిన్ ఈ, మెగ్నీషియం, మాంగనీస్, కాపర్, ప్రొటీన్, ముఖ్యమైన కెమికల్స్, ఫ్లావనాయిడ్, మినరల్స్ ఉంటాయి. మంచి కొలెస్ట్రాల్ కు కారణమవుతుంది. చెడు కొలెస్ట్రాల్, రక్తపోటును తగ్గిస్తుంది. దీంతో గుండె కు కూడా రక్షణ ఏర్పడుతుంది.

అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ లో ప్రచురితమైన తాజా అధ్యయనం ఫలితాల ప్రకారం.. ప్రతి రోజూ బాదం తినడం వల్ల బ్యుటిరేట్ సింథసిస్ ప్రక్రియ మెరుగుపడుతుందని తెలిసింది. ఇది షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్. దీనివల్ల పేగుల ఆరోగ్యం బలపడుతుంది. పైగా బాదంలో ఉండే ఫైబర్ కూడా జీర్ణవ్యవస్థకు మంచి చేస్తుంది.

**నిమ్మరసం కలిపిన నీరు**

మనలో ఎక్కువ మందికి ఉదయం నిద్ర లేవగానే టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ దీనికి బదులు నిమ్మరసం కలిపిన నీరు తాగి చూడండి. ఇది జీర్ణ వ్యవస్థకు ప్రేరణనిస్తుంది. కడుపుబ్బరం, కడుపులో మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. ఎందుకంటే నిమ్మరసం కడుపులోకి వెళ్లిన తర్వాత అక్కడి నుంచి టాక్సిన్లను బయటకు పంపిస్తుంది. నిమ్మలో ఉండే అసిడిటీ జీర్ణ రసాలను ఉత్పత్తయ్యేలా చేస్తుంది. దీంతో తీసుకున్న ఆహారం కూడా చక్కగా జీర్ణమవుతుంది.

**వ్యాయామం**

ఉదయం వేళ వ్యాయామం మరో ముఖ్యమైన అంశం. స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలి. యోగా చేసుకోవచ్చు. రక్త ప్రసరణ పెరిగేలా వేగంగా నడవడం, ఏరోబిక్ వ్యాయామాలు, లేదంటే కాళ్లూ, చేతులను కదిలించేవి అయినా చేసుకోవచ్చు. దీనివల్ల కూడా జీర్ణశక్తి బలపడుతుంది. ముక్కు ద్వారా దీర్ఘ శ్వాస తీసుకుని నోటి ద్వారా విడుదల చేసేదీ అనుసరించొచ్చు.



# రోలెక్స్‌ని జీరోని చేసిన తారక్ కొత్త లుక్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఇటీవల రెండు కారణాలతో నిరంతరం చర్చల్లోకొస్తున్నాడు. ఒకటి మారిన అతడి రూపం.. రెండోది కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందస్తున్న డ్రాగన్. అయితే తారక్ మారిన రూపానికి కారణం కూడా డ్రాగన్. ఈ సినిమా కోసం తారక్ తన సర్వస్వాన్ని అర్పిస్తున్నాడు. రేయింబవళ్లు కఠోరంగా మేకోవర్ కోసం శ్రమిస్తున్నాడు. ఇందులో అతడు మాఫియా డాన్‌లకే తాతలా కనిపిస్తాడు! అంటూ ఒకటే గుసగుస వినిపిస్తోంది.


ఏది ఏమైనా తన మేకోవర్ కోసం తారక్ ఎంతగా శ్రమిస్తున్నాడో అతడి వాలకం చెబుతోంది. ఇటీవలి కాలంలో ఎన్టీఆర్ పూర్తిగా సన్నబడిపోయాడు. ముఖాకృతి అనూహ్యంగా మారిపోయింది. ముఖ కవళికల్లో చాలా మార్పు కనిపించింది. అయితే ఇదంతా కఠినమైన డైట్, శారీరక శ్రమ కారణంగా వచ్చిన మార్పు మాత్రమేనని ఫిట్నెస్ ఔత్సాహికులు భావిస్తున్నారు. 6 ప్యాక్, 8 ప్యాక్ వంటివి కావాలంటే దానికోసం కఠిన వ్యాయామం, కఠోరమైన శిక్షణ అవసరం. తిండితో పాటు, నీళ్లను కూడా పరిమితంగా అవసరం మేర మాత్రమే తాగాల్సి ఉంటుంది. అందుకే తారక్ రూపం చూడగానే అభిమానులు కూడా కొంత కంగారు పడిన మాట వాస్తవం. తారక్ మరీ ఇంత సన్నగా మారడంపై కొన్ని సందేహాలు కూడా వ్యక్తమయ్యాయి.అయితే అతడు పూర్తి ఫిట్ గా ఉన్నాడా లేదా? అనేది అభిమానులు తెలుసుకునేందుకు లేటెస్టుగా ఇంటర్నెట్ లో ఒక ప్రూఫ్ లభించింది. ఇది రేర్ ఫోటోగ్రాఫ్. తారక్ లుక్ ని షేపప్ చేస్తూ సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్ చాలా బిజీగా కనిపించగా, దగ్గరుండి మరీ ప్రశాంత్ నీల్ ప్రతిదీ గైడ్ చేస్తూ కనిపించిన రేర్ ఫోటోగ్రాఫ్ నెట్ లో వైరల్ గా మారుతోంది. దీనిని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ జోడీ లుక్ విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అర్థమవుతోంది.

ఇప్పుడు మరోసారి తారక్ రూపం ఎలా ఉంటుందో పరిశీలించేందుకు వీడియో రూపంలో మరో ఆధారం అందుబాటులోకి వచ్చింది. ఇది ప్రఖ్యాత %--%రోలెక్స్ వాచ్%--% లేటెస్ట్ వెర్షన్ ప్రచారం కోసం షూట్ చేసిన వీడియో. తారక్ నేరుగా రోలెక్స్ షోరూమ్ కి వెళ్లి యజమానులను అభినందిస్తున్నాడు. అంతేకాదు అతడు తన చేతికి ఒక బ్రాండ్ న్యూ రోలెక్స్ వాచ్ ని ధరించాడు. ఈ వాచ్ ఖరీదు 2 కోట్లు పైమాటే. అయితే ఈ ఎపిసోడ్ లో కూడా రోలెక్స్ కంటే తారక్ రూపమే అందరి దృష్టిని ఆకర్షించింది. ఎన్టీఆర్ చూడటానికి సన్నగా కనిపిస్తున్నా కానీ, అతడి నిజ రూపం ఎలా ఉందో తెలియాలంటే ఓపెన్ బాడీని ప్రదర్శించాలి. అయితే షర్ట్ ఉన్నా కానీ, అతడి బాడీ పూర్తిగా రాటు దేలి షేపప్ అయ్యి కనిపిస్తోంది. ఫిజికల్ గా అతడు ఎలా ఉన్నాడో తెలియాలంటే షర్ట్ విప్పి చూపించాలి. కానీ ఆ పని అతడు తెరపై చేస్తాడేమో కానీ, ఇప్పుడు ఓపెన్ గా చూపించడు. మొత్తానికి తారక్ మేకోవర్ మరోసారి ఇంటర్నెట్ లో పెద్ద డిబేట్ కి తెర తీసింది.తారక్ ని బీస్ట్ మోడ్ లో జ్వలింపజేస్తామని ప్రశాంత్ నీల్ పదే పదే చెబుతున్నాడు. దానికోసం అతడిని తీవ్రంగానే శ్రమ పెడుతున్నాడని అర్థమవుతోంది. ఇక దేవర తర్వాత వార్ 2 షాకిచ్చింది. అందుకే మరో పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ కోసం తపిస్తున్న తారక్ కూడా ఎక్కడా హార్డ్ వర్క్ విషయంలో తగ్గడం లేదు. ఎన్టీఆర్- నీల్ ప్రాజెక్ట్ %-%డ్రాగన్%-% కోసం మైత్రి మూవీ మేకర్స్ అత్యంత భారీ బడ్జెట్ ని వెచ్చిస్తున్న సంగతి తెలిసిందే.

నాగార్జున కల్ట్ క్లాసిక్ %- శివ%-% రీరిలీజ్ వెనక బృందాన్ని అభినందిస్తూ ఒక వీడియోలో కనిపించినప్పుడు తారక్ కొత్త లుక్ మొదట అందరి దృష్టిని ఆకర్షించింది. అభిమానులు అతడి సన్నని రూపాన్ని చూసి ఆశ్చర్యపోయారు. ఎన్టీఆర్ తన పాత లుక్‌ని, బలాన్ని తిరిగి పొందాలని పలువురు వ్యాఖ్యానించారు. కానీ తారక్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తో తన తదుపరి చిత్రంపైనే ఎక్కువగా ఫోకస్ చేసాడు.



# సీనియర్ హీరోలతో చేయడానికేం ఇబ్బంది లేదు



నటీనటులన్న తర్వాత ఎవరైనా సరే ఎలాంటి పాత్రకైనా సిద్ధంగా ఉండాలి. అప్పుడే నటిగా తమ ప్రతిభ ఏంటనేది ఆడియన్స్ కు అర్థమవుతుంది. అలా కాకుండా ఎప్పుడూ ఒకే తరహా పాత్రలు చేయడం చేస్తే నటిగా మంచి పేరు అందుకునే భాగ్యం కోల్పోయినట్టే అవుతుంది. అయితే కొన్నిసార్లు అదృష్టం బావుండటం వల్ల అవకాశాలొచ్చినా కొంతమందికి యాక్టర్లుగా మంచి పేరు మాత్రం రాదు.అసలు విషయానికొస్తే ఇచ్చట వాహనములు నిలుపరాదు మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన మీనాక్షి చౌదరి ఆ తర్వాత అడివి శేష్ తో కలిసి హిట్2 సినిమాలో నటించి మంచి హిట్ ను ఖాతాలో వేసుకుంది. హిట్2 సక్సెస్ తర్వాత మీనాక్షికి తెలుగులో వరుస అవకాశాలు క్యూ కట్టడంతో ఈ హర్యానీ భామ పలు సినిమాలతో బిజీగా మారిపోయింది.

**వరుస సక్సెస్‌ల్లో మీనాక్షి**

గుంటూరు కారం మూవీలో మహేష్ బాబు సరసన సెకండ్ హీరోయిన్ గా నటించిన మీనాక్షి చౌదరి, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం లాంటి సినిమాల్లో హీరోయిన్ గా నటించి వరుస సక్సెస్‌లను నమోదు చేసుకుంది. అయితే రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనాక్షి తన సినీ కెరీర్ గురించి, ఇండస్ట్రీలో తన అనుభవాల గురించి ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకుంది.

**ఇకపై అలాంటి పాత్రలు చేయను**

పెద్ద హీరోలతో కలిసి తాను చేసిన సినిమాలేమైనా ఫ్లాపైతే దానికి తనను బాధ్యురాలిని చేశారని చెప్పిన మీనాక్షి, లక్కీ భాస్కర్ మూవీలో ఓ పిల్లాడికి తల్లిగా కనిపించిన సంగతి తెలిసిందే. లక్కీ భాస్కర్ కథ విపరీతంగా నచ్చడం వల్లే ఆ సినిమా చేశానని, కానీ ఇక మీదట పిల్లల తల్లిగా కనిపించే పాత్ర వస్తే మాత్రం మొహమాటం లేకుండా నో చెప్తానని చెప్తోంది మీనాక్షి.

**రూమర్ల విషయంలో కోపమొస్తుంది**

సీనియర్ హీరోలతో కలిసి సినిమాలు చేయడానికి తనకెలాంటి సమస్యలూ లేవని చెప్తున్న ఈ ఆరడుగుల రెండు అంగుళాల భామ, అలా చేయాల్సి వస్తే దాన్ని ఓ కొత్త జానర్ గా భావిస్తానని తెలిపింది. వెంకీతో కలిసి సంక్రాంతికి వస్తున్నాం మూవీని చాలా ఎంజాయ్ చేస్తూ చేశానని, చిరంజీవితో కలిసి విశ్వంభర చేయడం చాలా మంచి ఆఫర్ గా భావిస్తున్నట్టు పేర్కొంది. అయితే రూమర్ల విషయంలో మాత్రం తనకు చాలా కోపమొస్తుందని, తన గురించి ఏదైనా చెప్పాలంటే స్వయంగా తానే అనౌన్స్ చేస్తానని, తనకు సోషల్ మీడియా ఉందని చెప్పారు. సౌత్ ఇండియన్ కల్చర్ అంటే తనకెంతో ఇష్టమని చెప్తున్న మీనాక్షి, తన హైట్ కారణంగా అమ్మాయిలు కూడా తనతో మాట్లాడేందుకు ఎక్కువ ఇష్టపడేవారు కాదని చెప్పింది.